# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



బుధవారం 17, జూన్ 2026 8 పేజీలు

# మనీ విజన్ ప్రారంభం

## ప్రైవేటు విద్యా సంస్థల ఫీజుల దోపిడి




**ఖమ్మం, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా కొనసాగిస్తున్నారు. ఫీజుల పేరుతో అందిన కానికి దోచుకుంటున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన అనేక విద్యా సంస్థలు, క్రమంగా విద్యను సేవా రంగం నుంచి వ్యాపార రంగంగా మార్చేస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వివరాలు 2 లో..

### విద్య పేరుతో వ్యాపారం

### విచ్చలవిడిగా ఫీజుల పెంపు

### తల్లిదండ్రులపై ఆర్థిక భారం

ముఖ్యంగా ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో ఫీజుల పెంపు, పాఠ్యపుస్తకాల విక్రయాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ఫీజుల పేరిట వేల నుంచి లక్షల వరకు వసూళ్లుప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ఫీజులను భారీగా పెంచుతున్నాయి. ట్యూషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, కంప్యూటర్ ఫీజు, ల్యాబ్ ఫీజు, బస్ ఛార్జీలు వంటి వివిధ పేర్లతో వసూళ్లు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల నియంత్రణ నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని చాలావరకు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు విద్యాసంస్థలు విద్యార్థి అడ్మిషన్‌ను ఫీజుల చెల్లింపుతో ముడిపెట్టి ఒత్తిడి తెస్తున్నారు.

# ఐక్యతే లేదు.. సభ్యత్వాలు ఎలా?

## నలుగురు నాయకులు నాలుగు దిక్కులు..!

### కేటీఆర్ మంత్రం ఫలించేనా....

### పైకే ఐక్యత రాగం లోపల అంతా విషమేనా...!!!

### కొందరు నాయకులు తీరుపై కార్యకర్తల అసహనం



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ ఎస్ నాయకుల ఐక్యతరాగం నిజమేనా ?? లేక పైకి మాత్రమే నటిస్తున్నారా ?? గత ఎన్నికల వరకు ఒకరిపై మరొకరు కత్తులు దూసుకన్న నేతలకు గుణపాఠం వచ్చిందా.?? లేదా? పార్టీ అధినేత వేసే మొట్టికాయలకు భయపడి కార్యకర్తల ముందు నటిస్తున్నారా ??? అనే వీ అవిభక్త ఖమ్మం జిల్లా బీఆర్ ఎస్ కార్యకర్తల మెదడులలో మెదులుతున్న ప్రశ్నలు..ఇప్పటికైనా నాయకులు మారితే భవిష్యత్తు అందంగా ఉంటుందని కరుడుగట్టిన కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ పదేండ్ల అధికారంలో ఉంటేనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కొక్క సీట్లు మాత్రమే గెలుచుకున్న గులాబీ పార్టీ ఈసారైనా 10కి 10 సీట్లు గెలుచుకునే ప్రణాళికను రూపొందిస్తారని కొండంత ఆశతో ఎదురుచూస్తున్న కార్యకర్తలకు ఖమ్మంకు వచ్చే కేటీఆర్ సమాధానం చెప్పే అవకాశం ఉందని ఆ పార్టీ సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు.

2వ పేజీలో...



# ప్రభుత్వ భూకబ్జాదారులపై రెవెన్యూ మంత్రి కన్నెర్ర

### రెవిన్యూ, నీటిపారుదల శాఖల, యంత్రాంగం కసరత్తు

### ఎఫ్ టి ఎల్, ప్రభుత్వ భూములు గుర్తింపు పై సర్వే

### “వార్త వరస కథనాలకు“ కదిలిన యంత్రాంగం

### వేశ్య కాంతల చెరువును జల్లెడ పడుతున్న అధికారులు

సత్తుపల్లి జూన్ 16 ప్రభాతవార్త 16వ పేజీలో...




2వ పేజీలో...

# అభివృద్ధి ముసుగులో అప్పుల భారం..

### ఎజెండాలు ఎజెండాలు తప్ప ప్రజా సంక్షేమం కరువు

### రుణాలతో పేరుతో అవినీతి రహదారి

### సర్వసభ సమావేశం తరువాత కనుమరుగైన కమిషనర్

### అవినీతిని పసిగట్టలేని పార్టీ కార్పొరేటర్లు?

కొత్తగూడెం కార్పొరేషన్,ప్రభాతవార్త

కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత అభివృద్ధిని ఉరకలు వేయించాలి... కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపించాలి అని ఉత్సాహంతో అప్పులు చేసి మరి తొలి పాలకవర్గం అభివృద్ధి పనులు చేయాలని యోచిస్తోంది. ఈ విధానాన్ని చూస్తుంటే పెద్దలు చెప్పిన సామెత “ కొండనాలుకకు మందు రాస్తే ఉన్న నాలుక ఊడింది“ అన్న చందంగా ఉందంటూ ప్రజలు వాపోతున్నారు. కోట్ల రూపాయలు అప్పు చేసి అభివృద్ధి చేయడం ఎందుకు ఉన్నదాంట్లో సరిపెట్టుకొని ఒక్కొక్క అభివృద్ధిని చేయవచ్చు కదా అని సలహాలు ఇస్తున్నారు. అభివృద్ధి



ముసుగులో అప్పుల భారం పెరిగిపోయి ప్రజలు అవి టాక్స్ ల రూపంలో చెల్లించాల్సి వస్తుందేమో అని ఆందోళన చెందుతున్నారు జెండాలు ఎజెండాలు తప్ప ప్రజా సంక్షేమం కరువుతోందని కోట్ల నిధులు

# ఐక్యతే లేదు.... సభ్యత్వాలు ఎలా?

## మొదటి పేజీ తరువాయి..

భారత రాష్ట్ర సమితి పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ పై పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసేందుకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఖమ్మం వస్తున్నారు.. ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఎంపిక చేసిన బూతు బూతు స్థాయి స్థాయి కార్యకర్తలు కార్యకర్తలు నాయకులు నాయ సుమారు 1000 మంది హాజరుకానున్నారు ఎంపిక చేసిన కార్యకర్తలు మాత్రమే హాజరు కావాలని ఇది బహిరంగ సభ కాదని ఇప్పటికే ఆ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి తక్కెళ్ళపల్లి రవీందర్రావు ప్రకటించారు అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాలలో ఉన్న కరడుగట్టిన కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యేందుకు సన్నద్ధమ వుతున్నారు.. అయితే టిఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలో బలంగానే ఉన్నప్పటికీ ఆ పార్టీకి చెందిన అగ్ర నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం ఒకరిపై మరొకరు విమర్శలు,వెన్నుపోట్లు పొడుచుకోవడం వల్లన గత ఎన్నికల్లో పార్టీకి తీరని నష్టం వాటిల్లిందని అనేక వేదికల మీద టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెల్లడించారు ఐక్యతగా ఉండాలని పలుమార్లు చెప్పినప్పటికీ కూడా ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రధాన నాయకుల మధ్య ఐక్యత లోపించడంతోనే నష్టం వాటిల్లుతుందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ఒక ప్రధాన నాయకుడికి వ్యతిరేకంగా కొంతమంది నాయ కులు ఒక వర్గంగా ఉంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. సంబంధిత నాయకుడి పై ప్రతి వేదికలోనూ అగ్ర నాయకులకు లేనిపోని విషయాలను చెబుతూ వ్యతిరేకతను పెంచే దుకు ప్రయత్నిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తు న్నాయి ప్రధాన నాయకుడికి వ్యతిరేకంగా ఒక కోటరి ఏర్పడింది. దీంతో గత కొంత కాలం నుంచి పార్టీ కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహిస్తూ వస్తున్నారు. జిల్లా పార్టీ కీలక బాధ్యతలో ఉన్న వ్యక్తిని ఆ పదవి నుంచి తప్పించాలని ఒక వర్గం తీవ్రంగా ప్రయత్నిస్తుంది. అయితే సంస్థాగత ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నిజిల్లా కమిటీలను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఇక జిల్లాకు చెందిన ఇద్దరు బలమైన నాయకులపై పార్టీ అధిష్టానవర్గానికి ఒక్కరిద్దరు నేతలు తప్పుడు నివేదికలు ఇచ్చి, పొమ్మనలేక పొగపెట్టడం వల్ల ఇద్దరు కీలక నేతలు పార్టీ నుంచి నుంచి బయటకు వెళ్ళి పోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఒక దశలో స్వాకాశా కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత సైతం తుమ్మల నాగేశ్వర్ రావు వంటి బలమైన సీనియర్ నేతను వదులు కొని తప్పు చేశామని బహిరంగంగా అంగీ విషయం తెలిసిందే. ఇక భద్రాద్రి జిల్లాలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర్రావు, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుల మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే పరిస్థితి ఏర్పడింది. నియోజకవర్గ ఇంచార్జ్ లకు తెలియకుండా మండల, పట్టణ పార్టీ కమిటీలను ప్రకటించడంతో కొత్తగూడెం, ఇల్లెందు, అశ్వా రావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ అంగీకరిం చలేదు. పినపాక నియోజకవర్గానికి చెందిన రేగా కాంతారావు కొత్తగూడెం సెగ్మెంట్లో తనకంటూ ఒక వర్గానికి తయారు చేసుకోవడానికి వనమా వ్యతిరేక వర్గీయులను ప్రోత్సహించడం, ఇటీవల జరిగిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో రేగా కాంతారావు తన వర్గీయులకు టిక్కెట్లు ఇప్పించుకోవడానికి చేసిన ప్రయత్నం వల్ల రేగా వనమా లమధ్య తీవ్ర విభేదాలు చోటు చేసుకున్నాయి. కొత్తగూడెం సెగ్మెంట్ ఇంచార్జ్ వద్దిరాజు రవిచంద్ర పలు మార్లు జోక్యం చేసుకొని ఇరువురిని సమన్వయం పర్చడం వల్లనే అన్ని డివిజన్లు గెలుచుకోవడం జరిగింది. ఇల్లెందు సెగ్మెంట్లో కూడా దాదాపు ఇదే పరిస్థితి ఏర్పడింది. ఇది ఇలా ఉంటే వైరా, భద్రాచలం, కొత్తగూడెం నియోజకవర్గాలకు ఇంచార్జ్ లు లేక పార్టీ రోజు రోజుకు బలహీన పడే పరిస్థితి ఏర్పడింది. వైరా నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ మరణించడంతో అక్కడ ఇంకా ఎవ్వరిని ఇంచార్జ్గా నియమిం చలేదు. ఇక్కడ ఇంచార్జ్ పదవి కోసం మదన్ లాల్ భార్య, కుమార్తె తోపాటు మాజీఎమ్మెల్యే డాక్టర్ చంద్రావతి, గిరిబాబు పోటీ పడుతు న్నారు. ఇక భద్రాచలం నుంచి బి ఆర్ ఎస్ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అక్కడ కూడా కారు పార్టీని ముందుకు నడిపించే సారథి లేకుండా పోయారు. కొత్తగూడెంలో నియోజ కవర్గ ఇంచార్జ్గా వనమా వెంకటేశ్వర్ రావు ఉన్నప్పటికీ ఆయన వయస్సు మీద పడటం వల్ల చురుకుగా పాల్గొన్నలేక పోతున్నారు. ఇలాంటి పరిస్థితిలో బుధవారం జిల్లాకు వచ్చేస్తున్న పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావు జిల్లా నాయకులను సమన్వయ పర్చి ఏకత్రాటిపై నడిపించాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నారు

# మనీ విజన్" ప్రారంభం

## మొదటి పేజీ తరువాయి..

### పాఠశాలలలోనే స్టోర్ రూములు.. నిబంధనలు గాలికి వదిలేశారు

విద్యా సంస్థలలోనే ప్రత్యేకంగా స్టోర్ రూములను ఏర్పాటు చేసి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు, స్కూల్ బ్యాగులు, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టులు వంటి వస్తువులను విక్రయించడం మరో వివాదాస్పద అంశంగా మారింది.తల్లిదండ్రులకు బయట మార్కెట్లో కొనుగోలు చేసే అవకాశం లేకుండా, పాఠశాలలు సూచించిన స్టోర్ల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మార్కెట్ ధరల కంటే అధిక రేట్లకు వస్తువులు విక్రయించడం ద్వారా భారీ లాభాలు ఆర్జిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. కొందరు మనీ విజన్ కు పాల్పడి అతి తెలివిగా బుక్ స్టాల్స్ నే వ్యాపార కేంద్రంగా మలుచుకొని ఆయా విద్యాసంస్థలు ముద్రించిన పుస్తకాలను మార్కెట్లలో ఉన్న బుక్ స్టాల్లో ఉంచి అధిక ధరలకు వారి పుస్తకాలను విద్యాసంస్థలు సూచించిన ధరకు విక్రయిస్తున్నారు. తల్లిదండ్రులకు బయట వ్యక్తులకు తెలియకుండా బుక్ స్టాల్ నిర్వాహకులే విక్రయిస్తున్నట్లు బ్రహ్మాండజేసి అడ్డదారిలో విద్యను అమ్ముకానికి పెడుతున్నారు.కొన్ని విద్యాసంస్థలు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలతో పాటు ప్రైవేటు ప్రచురణ సంస్థల పుస్తకాలను తప్పనిసరి చేస్తున్నాయి. దీంతో ఒక్కో విద్యార్థి పుస్తకాల కొనుగోలుకే వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.అదే తరగతికి చెందిన విద్యార్థులకు అవసరానికి మించి పుస్తకాలను కొనుగోలు చేయించాలని సూచించడం వల్ల తల్లిదండ్రులపై అదనపు భారం పడుతోంది. విద్యార్థుల విద్యాభివృద్ధి కంటే వ్యాపార ప్రయోజనాలే ప్రధానంగా మారుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### యూనిఫాంల విక్రయంలోనూ భారీ లాభాలు

పాఠశాలలు నిర్ణయించిన ప్రత్యేక డిజైన్ యూనిఫాంలను బయట కుట్టించుకునే అవకాశం లేకుండా, తమ వద్దనే కొనుగోలు చేయాలని సూచిస్తున్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఒక్కో యూనిఫాం సెట్కు మార్కెట్ ధర కంటే రెండింతలు, మూడింతలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.అదే విధంగా షూస్, సాక్స్, టైలు, బెల్టులు వంటి వస్తువులను కూడా నిర్దిష్ట బ్రాండ్ల పేరుతో విద్యా సంస్థల పేరుతో ముద్రించినవి అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

### విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం

ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల భారాన్ని మోయలేక ఇబ్బందులు పడుతున్నాయి. కొందరు తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లలను చదివిస్తున్న పరిస్థితి నెలకొంది.విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు. అయితే అధిక ఫీజుల కారణంగా నాణ్యమైన విద్య పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందని ద్రాక్షగా మారుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.నిబంధనలు ఉన్నా అమలు ఎక్కడ?విద్యా సంస్థల ఫీజుల నియంత్రణ, విద్యార్థులపై అనవసర భారం మోపకుండా చూడటం వంటి అంశాలపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో లోపాలు కనిపిస్తున్నాయని విద్యావేత్తలు అభిప్రాయపడు తున్నారు. పాఠశాలలలో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించరాదని పలు సందర్భాల్లో మార్గదర్శకాలు జారీ అయినప్పటికీ, కొన్ని విద్యాసంస్థలు వాటిని బేఖాతరు చేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి.

### విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణపై విమర్శలు

ఖమ్మం జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థల వ్యవహారంపై ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఇంజనీరింగ్ కళాశాలపై అధికారులు తగిన పర్యవేక్షణ చేపడుతున్నారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఫీజుల నిర్ణయం, పాఠ్యపుస్తకాల విక్రయాలు, యూనిఫాం అమ్మకాలు, ఇతర వసూళ్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కొన్ని విద్యాసంస్థలు నియంత్రణ లేకుండా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తల్లిదండ్రుల డిమాండ్లు తల్లిదండ్రులు ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులకు పలు డిమాండ్లు చేస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలి.పాఠశాలలలో స్టోర్ రూముల ద్వారా జరిగే విక్రయాలపై విచారణ చేపట్టాలి.పుస్తకాలు, యూనిఫాంల కొనుగోలులో తల్లిదండ్రులకు స్వేచ్ఛ కల్పించాలి.నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఫీజుల నియంత్రణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి.ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన సమయంవిద్య ఒక సేవ. అది వ్యాపారంగా మారితే సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండదు. ఖమ్మం జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థల ఫీజుల వ్యవహారం, విద్యా సామగ్రి విక్రయాలు, అధిక వసూళ్లపై వస్తున్న ఆరోపణలు నిజమైతే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని విద్యార్థి తల్లిదండ్రులు భావిస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల ఆర్థిక స్థితి, విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటేనే విద్యా రంగంలో పారదర్శకత నెలకొంటుందని ప్రజలు ఆశిస్తున్నారు.ఖమ్మం జిల్లాలో విద్యా సేవల పేరుతో అధిక లాభాల కోసం తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేసే పరిస్థితులు ఉంటే వాటిని అరికట్టడం ప్రభుత్వ బాధ్యత. విద్యార్థుల భవిష్యత్తును కాపాడుతూ, నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా విద్యాశాఖ కఠిన పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అభివృద్ధి ముసుగులో అప్పుల భారం..

## మొదటి పేజీ తరువాయి..

అప్పు తీసుకొచ్చి వాటికి వడ్డీ కట్టాలంటే సరైన ఆదాయ వనరు కూడా లేదని అయినా కానీ అప్పులు చేసి అభివృద్ధి చేయాలని ఎలా యాస్ చేస్తున్నారంటూ సీనియర్ నేతలు రాజకీయ విశ్లేషకులు నిలదీస్తున్నారు. కార్పొరేషన్గా ఏర్పడితే మరింత అభివృద్ధి జరుగుతుందని... నగర సమగ్రాభివృద్ధి ఉరకలు వేస్తుందని భావించిన ప్రజలకు టాక్స్ ల భారం పడనున్నట్లు తెలుస్తోంది. రుణాల పేరుతో అవినీతికి రహదారి వేస్తారా అంటూ పాలకవర్గంలోనే కొంతమంది అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తొంది అయితే ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశం తర్వాత కమిషనర్ నెల రోజులు కనుమరుగవడం వెనుక ఆంతర్యం ఏమిటి తమ పక్షనే అవినీతి జరుగుతున్న దానిని కార్పొరేటర్లు ఎందుకు పసిగట్ట లేకపోతున్నారంటూ జనం గ గోలు పెడుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి రాజ్యమేలుతున్న బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన పాలకవర్గం తిరగబడకుండా వత్తాసుపలకడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### నాడు అప్పు తీస్తే అడ్డుకున్నారు... నేడు అదే సరి అని అంటున్నారు...

గతంలో కిన్నెరసాని నీటి కోసం టిఎండిపి నుండి 44 కోట్లు అప్పు తీసుకొస్తే అడ్డుపడిన ఈ నాయకులే... ఇప్పుడు జర్మనీ బ్యాంకు నుండి 300 కోట్లు అప్పు తీసుకొస్తున్న ఎందుకు సరే అని అంటున్నారని ప్రజలు నిలదీస్తున్నారు. 13 శాతం వడ్డీతో 300 కోట్లు అప్పు తీసుకొస్తే ఏడాదికి 39 కోట్లు వడ్డీకే చెల్లించాల్సి వస్తున్నా కానీ ఎందుకు వెనక్కి తగ్గడం లేదని సరైన ఆదాయ మార్గాలు లేకపోయినా ఏ విధంగా తెచ్చిన అప్పు చెల్లిస్తారంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు అభివృద్ధి చేయాలంటే కచ్చితంగా అప్పు తీసుకురావాలి అప్పుడే అభివృద్ధి జరుగుతుందని నేతలు చెబుతున్న మాటలు విని విస్తూ చెందుతున్నారు. పాలకవర్గం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను చూస్తుంటే భలే ముచ్చటేస్తుందని అన్ని రకాల ఫండ్స్ ను తీసుకొచ్చి అభివృద్ధిని చేసి చూపించాలి కానీ అప్పులచేసి అభివృద్ధి చేయవద్దంటూ ప్రజలు ధ్వజమెత్తుతున్నారు అసలు ఎలాంటి సమాచారం లేకుండానే ఎజెండాలు తయారుచేసి ప్రజా సంక్షేమం అని చెప్తున్నారు కానీ అసలు తీసుకొచ్చిన నిధులు ఎవరి పర్సంటేజ్ కోసం ఎవరికి ఉపయోగపడేలా చేస్తున్నారో అర్థం కావడం లేదంటూ నగరవాసులు ధ్వజమెత్తుతున్నారు.

### అప్పు చేసి అభివృద్ధి చేయొద్దు...

కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ప్రాంతాలను అప్పుచేసి అభివృద్ధి చేయవద్దని నగరవాసులు వేడుకుంటున్నారు. ముఖ్యంగా గ్రంథాలయం నిర్మాణంతో పాటు బస్టాండ్ నిర్మాణం పాత మున్సిపల్ కార్యాలయాన్ని పడగొట్టి నూతన కార్పొరేషన్ కార్యాలయం నిర్మించడం ఇలా వివిధ రకాల అభివృద్ధి పనులకు ప్రపోజల్ పెట్టి మొత్తం 600 కోట్లు ఖర్చు అవుతుందని వాటిలో జర్మనీ బ్యాంకు నుండి 300 కోట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి మిగిలిన 300 కోట్లను రాబట్టి అభివృద్ధి చేస్తామని పాలకవర్గం నిర్ణయించింది. అయితే ఈ అప్పుల భారం ప్రజలపై కచ్చితంగా పడుతుందని జర్మనీ బ్యాంకు నుండి తీసుకొచ్చి 300 కోట్లకు ఏడాదికి 13 శాతం చొప్పున 39 కోట్లు వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని అసలు కార్పొరేషన్ లో సరైన ఆదాయం లేకపోతే ఎలా వడ్డీ చెల్లిస్తారని ప్రజలు నిలదీస్తున్నారు అప్పుచేసి అభివృద్ధి వద్దు పట్టణాన్ని తాకట్టు పెట్టొద్దు అని ప్రజలు వేడుకుంటున్నారు.

### కొత్త బకాయిలు అంటున్నారు పాత బకాయిల సంగతేంటి

గతంలో కిన్నెరసాని నీళ్ల కోసం తీసుకొచ్చిన 44 కోట్లు దానికి 13 శాతం వడ్డీతో కలిపి అప్పటినుండి ఇప్పటివరకు మొండిబకాయిలు అలానే ఉన్నా వాటిని చెల్లించకుండానే ఇప్పుడు కొత్త బకాయిలని అంటున్నారు. కిన్నెరసాని రా వాటర్ 100 కోట్లు, హుడకో ఎల్ఐసి 78 కోట్లు టిఎండిపి ప్రపంచ బ్యాంక్ 44 కోట్లు బకాయిలకు గాను సుమారు 5.5 కోట్లు వడ్డీ, అసలు కలిపి నేటికీ సుమారు 228 కోట్లు చెల్లించలేదు. వాటిని తీర్చడానికి ఆపసోపాలు పడుతుంటే ఇప్పుడు కొత్త బకాయిలను ఎలా తీరుస్తారని ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. కేవలం అధికారులు కమిషన్ల కోసమే అప్పులు చేస్తున్నారు తప్ప ఇంకొకటి లేదని గతంలో తెచ్చిన వాటికి అసలు వడ్డీ కలుపుకొని దాదాపు 228 కోట్లు అయిందని ఇప్పుడు కొత్త బకాయిలు అంటే పాత బకాయిల సంగతి ఏంటని నిలదీస్తున్నారు.

### సర్వసభ్య సమావేశం తర్వాత కనుమరుగైన కమిషనర్

ఈనెల ఆరో తేదీన కార్పొరేషన్ పాలకవర్గ సర్వసభ సమావేశం జరిగింది . అయితే ఈ సమావేశం తర్వాత సదరు కమిషనర్ సెలవు పై వెళ్లడం ఎలక వెనక ఆంతర్యమేంటని కార్పొరేషన్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఎవరి కి చెప్పకుండానే ఎజెండాను తయారుచేసి వాటిని హడావిడిగా ఆమోదింపచేసి అప్పుల ఊబిలో పడేస్తామంటే ఊరుకునేది లేదని ఎవరి స్వప్రయోజనం కోసం ఈ ఎజెండాను ప్రవేశపెట్టారో సర్వసభ సమావేశంలో కార్పొరేటర్లు నిలదీయడంతోనే కొన్ని రోజులు సదరు కమిషనర్ సెలవులో ఉన్నారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### నిధులను రాబట్టండి...

తాజాగా పాలకవర్గం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనుల జాబితాలో చాలావరకు నిధులు రాబట్టి వాటితో అభివృద్ధి చేసి చూపించవచ్చని కానీ అప్పు తీసుకొస్తే తప్ప అభివృద్ధి చేయమని పాలకవర్గం ఎజెండాలు తయారుచేసి ప్రజా సంక్షేమానికి బాటిల్ వేస్తున్నామని చెప్పున్నారు తప్ప అసలు అభివృద్ధి జరగదని లేదని ప్రజలు వాపోతున్నారు గతంలో కోట్ల నిధులు వెచ్చించి రైతు బజార్ వద్ద అదేవిధంగా మేదరబస్తీ కిరోసిన్ బంకు వద్ద నిర్మించిన కాంప్లెక్స్ లో నిరుపయోగంగానే పడి ఉన్నాయని వాటిని వినియోగంలోకి ఎందుకు తీసుకురావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు తొందరపాటు నిర్ణయాలు వద్దు అని, ఆర్టీసీ కార్పొరేషన్ నుంచి అలాగే గ్రంథాలయ సంస్థ నుంచి అదే విధంగా మున్సిపల్ శాఖ తరపున నిధులను రాబట్టి వాటి నిర్మాణాలు అభివృద్ధి చేయవచ్చని ప్రజలపై భారం పడిన నిర్ణయం తీసుకొని తొందరపాటుతో అందరికీ ఇబ్బందికరంగా మారవద్దని వేడుకుంటున్నారు.

### ఎవరిని అడిగి ఎజెండా తయారు చేశారు?

600 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించిన ఎజెండాను ఎవరిని అడిగి తయారు చేశారని కొంతమంది కార్పొరేటర్లు గగ్గోలు పెడుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్కు సింగరేణి సంస్థ తరఫున రెండు చెత్త ఆటోలను అందజేసిందని, అదేవిధంగా కార్పొరేషన్ పరిధిలో ఉన్న చెత్త ఆటోలు మర మ్మతులు గురైన వాటికి మరమ్మత్తులు చేయించడానికి సరిపడా డబ్బులు లేవని మూలన పడేసారే తప్ప వినియోగంలోకి తీసుకురావడం లేదని అలాంటిది కోట్ల రూపాయల అప్పు చేయడం ఎందుకని ఏం సాధించామని మనం ఎందుకు ఇలా చేస్తున్నామని ఒకసారి ఆలోచించాలని కొంతమంది కార్పొరేటర్లు మనవి చేస్తున్నారు. గతంలో కిన్నెరసాని జలాల కోసం అప్పు తీసుకొస్తే వ్యతిరేకించిన నాయకులు ఇప్పుడు వీలైతే అన్ని బ్యాంకులు నుండి అప్పు తీసుకొద్దామని ఎందుకు మాట్లాడుతున్నారని మంది బలంపై ఎజెండాను ఓకే చేయడం కాదని ప్రతి ఒక్కరిని అడిగి నిర్ణయం తీసుకోవాలని ఒకవేళ తీసుకొచ్చిన అప్పుకు వడ్డీ కూడా కట్టకపోతే పట్టణాన్ని మొత్తం సీజ్ చేయిస్తారా అని నిలదీస్తున్నారు.

### అవినీతిని పసిగట్టలేని పార్టీ కార్పొరేటర్లు

కొత్తగూడెం నగరపాలక పాలకవర్గం ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్న అధికారులు చేస్తున్న అవినీతిని పసిగట్టలేని అధికార పార్టీ కార్పొరేటర్లు చూస్తే విరినా మనం గెలిపించింది అని ప్రజలు విసుగుచెందుతున్నారు. కాంగ్రెస్ 28,సిపిఐ 22 బిఆర్ఎస్ 8 సిపిఎం 1 కార్పొరేటర్లు ఉన్న ఒక్క ఇండిపెండెంట్ కార్పొరేటర్ కంభంపాటి దుర్గా ప్రసాద్ ఇది సరైనా పాలన పద్ధతి కాదు దీనిపై న్యాయ పోరాటంకైనా సిద్ధం అని తీవ్రంగా కండించి సమావేశాన్ని బైకాట్ చేశారు. పార్టీల నుండి గెలుపొందిన కార్పొరేటర్లు మనకు ఏదో మంచి చేస్తారులే మన డివిజన్ అభివృద్ధి చెందుతుందిలే అని ఆశ పడిన ప్రజలకు ఎట్టకేలకు నిరాశే ఎదురైంది అని రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటున్నారు.

# రికార్డుల లో తీర్మానం

## ఫోర్జరీ ఆరోపణలపై విచారణ

## ఏపిఎం పిడమర్తి

కారేపల్లి జూన్ 16 ప్రభాతవార్త

సింగరేణి మండలం గంగారం తండా గ్రామంలో డ్వాక్రా గ్రూప్ సంఘ సభ్యుల అనుమతి లేకుండా రికార్డుల్లో తీర్మానంలో సంతకాల ఫోర్జరీకి పాల్పడ్డారని అభియోగంపై సంబంధిత వ్యక్తులపై విచారణ చేపట్టామని ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రమైన కారేపల్లి ఐకెపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల గంగారం తండా కు చెందిన ఒక గ్రూప్ కు సంబంధించి రెండు లక్షల రూపాయల రుణం మంజూరిపై ఇటీవల పత్రికల్లో వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టామన్నారు. దీనికి సంబంధించి సిసి పద్మ నిర్వహించిన ప్రాథమిక విచారణలో ఫోర్జరీ జరిగినట్లుగా నిర్ధారణ అయింది అన్నారు. గ్రూప్ కు సంబంధించి మహిళా సంఘ సభ్యులకు ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని పూర్తిస్థాయి విచారణ నిర్వహిస్తామన్నారు. దీనికి బాధ్యులైన వ్యక్తులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీసీ నివేదికే కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి పూర్తిస్థాయి నివేదికను అధికారులకు అందజేస్తామన్నారు




## ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నంబూరి నియామకం..

## ..తల్లాడ లో ఘనంగా సన్మానం....

తల్లాడ జూన్ 16: ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తల్లాడకు చెందిన వ్యాపారి నంబూరి మోహన్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల తల్లాడ ఆర్యవైశ్యు ల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి ప్రస్తుతం మోహన్ రావు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎరువులు పురుగుమందుల అసోసియేషన్ అధ్యక్షుడిగా వాసవి



కళ్యాణ మండపం చైర్మన్ గా పనిచేస్తుండగా అదనంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యస మహాసభ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక కావడంతో తల్లాడ లోని ఆర్యవైశ్యులందరూ కలిసి మోహన్ రావు ను సన్మానించారు ఒక మాటలో చెప్పాలంటే ఆర్యవైశ్యుల్లో విభేదాలు ఉన్న ఈ పదవి నీ కొణిజేటి రోశయ్య సీఎం పదవి వచ్చినంత సంతోషంలో ఆర్యవైశ్యులు ఆగమేఘాలపై కళ్యాణ మండపంలో కార్యక్రమం ఏర్పాటు చేసి అందరిని ఆశ్చర్య పరిచారు ఏది ఏమైనా తల్లాడలో ఆర్యవైశ్యులు ప్రధానంగా కోట్లాది రూపాయలతో వ్యాపారాలు చేసేవారు వారి పరిధికి వచ్చేసరికి ఎదుటివారిని ఇబ్బందులు చేయడంలో నూటికి నూరు శాతం సఫలీకృతు

లవుతున్నారనే గుసగుసలు విన వస్తున్నాయి ఏది ఏమైనా మోహన్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక కావడం అందరూ ఒక తాటిపైకి రావడం కూడా ఆర్యవైశ్యుల్లో తామంతా ఒకటే అని విషయాన్ని బహిర్గతం చేయడం లో సఫలీకృతులయ్యారు

..పురుగుమందుల వ్యాపారులు సన్మానం..

పురుగుమందుల అసోసియేషన్ మండల అధ్యక్షుడు నంబూరి మోహన్రావుకు ఆర్యవైశ్య సంఘం లో సభ్యుడిగా నియమితులు కావడం పట్ల సంఘం నాయకులు రేగళ్ల పుల్లారెడ్డి దగ్గుల నారాయణరెడ్డి తల్లాడ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి కోడూరు నాగేశ్వరావు బెల్లంకొండ అంజయ్య యాచవరం వెంకటరెడ్డి రెడ్డె వెంకటరెడ్డి మిట్టపల్లి కృష్ణ కటికే వెంకటేశ్వర్లు సన్మానించిన వారిలో ఉన్నారు



## ప్రసవంలో కూతురు రక్తస్రావంతో తల్లి మృతి

### వైద్యుల నిర్లక్ష్యం అంటున్న కుటుంబ సభ్యులు ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన.

గుండాల, జూన్ 16 ప్రభాతవార్త :

పురిటి నొప్పులతో బాధపడుతూ గుండాల ఆసుపత్రికి చేరిన ఓ గర్భిణి ప్రసవించగా కూతురు మృతి చెందింది కాగా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించగా తీవ్ర రక్తస్రావంతో తల్లి మృతి చెందింది ఈ సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మండలంలోని శంభుని గూడెం గ్రామానికి చెందిన దాట్ల వనజ 20 ఆదివారం తెల్లవారుజాము నుంచి పురిటి నొప్పులు వస్తున్న క్రమంలో కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి లో వైద్యులు ఎవరు అందుబాటులో లేరు దీంతో ఒకే ఒక్క నర్సు గర్భిణీకి డెలివరీ చేసింది ప్రసవించిన ఆడ శిశువు కదలిక లేకపోవడంతో ఆక్సిజన్ పెట్టి ఇల్లందు రిఫర్ చేశారు. ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు శిశువు మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. తల్లి వనిజకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఉన్నత వైద్య నిమిత్తం ఖమ్మం తరలించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. కుటుంబ సభ్యులు ప్రభుత్వ వైద్యులు లేక పోవడంతో వారి నిర్లక్ష్యంతోనే తన కూతురు, భార్య మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత వైద్యులపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రభుత్వ వైద్య శాఖ ఉన్నతాధికారి కిఫిర్యాదు చేశారు.



## నాబార్డ్ సహాయం సద్వినియోగం చేసుకోవాలి

కూసుమంచి, జూన్ 16 (ప్రభాతవార్త) :

మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్, వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ



శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు, మత్స్య రైతులకు జరుగుతున్న బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు అను అంశంపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం రెండవ రోజు మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, నాగర్ కర్నూల్, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు హాజరైనట్లు పాలేరు స్థానం శాస్త్రవేత్త ఎం శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాలోని చేసుమ్మలో క్షేత్రస్థాయిలో ఉన్న బయో ఫ్లాక్ యూనిట్ ను, లక్ష్మీ ప్రియ సమీకృత చేపల పెంపకం, సిరిపురం, పాలేరు చెరువులోని పంజరాలలో చేపల పెంపకం, మత్స్య పరిశోధన స్థానం పాలేరు వారి ఆధీనంలో గల చైనీస్ సర్క్యులర్ హేచరి, రాణి సమీకృత చేపల పెంపకం జుజ్జులరావుపేటను మత్స్య రైతులు క్షేత్రస్థాయిలో సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు శాంతన్న, బానోత్ రవీందర్, జి గణేష్ తదితరులు రైతులకు సూచనలు, సలహాలు అందించారు.

## బాధిత కుటుంబాలకు కందాళ పరామర్శ..

కూసుమంచి, జూన్ 16 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలంలోని బాధిత కుటుంబాలను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మంగళవారం స్వయంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన ఎర్రబోయిన వీరాస్వామి ఇటీవల కాలంలో అకాలమరణం చెందగా వీరాస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా వీరాస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఇలాంటి సందర్భాలలోనే మనోధైర్యం కూడగట్టుకుని సమాజంలో నిలబడాలని సూచించారు. అధైర్య పడొద్దని పార్టీగా అన్నివిధాలా అండదండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, లింగయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






## గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

బూర్గంపహాడ్ ,(ప్రభాతవార్త):

ఒడిస్సా రాష్ట్రం నుండి ములుగు జిల్లా మంగపేటకు అక్రమంగా బజాజ్ పల్సర్ బైక్‌పై గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను బూర్గంపహాడ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై మేడాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సారపాకలోని పల్లె ప్రకృతి వనం వద్ద మంగళవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న బైక్‌ను ఆపి తనిఖీ చేయగా 2.1 కిలోల గంజాయి లభించింది. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.1,05,000/గా ఉంటుందని అంచనా ములుగు జిల్లా మంగపేట మండలం కు చెందిన బడే భరత్,ఉప్పరపల్లి వెంకటేష్ లను అదుపులోకి తీసుకొని 2.1కేజీల గంజాయి,బజాజ్ పల్సర్ బైక్,2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించనున్నట్లు బూర్గంపహాడ్ ఎస్సై పేర్కొన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని, ప్రజలు అప్రమత్తంగా ఉండి సమాచారం అందించాలని కోరారు.



## వడదెబ్బతో వ్యక్తి మృతి

పెనుబల్లి, జూన్ 16, ప్రభాతవార్త

వడదెబ్బతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామానికి చెందిన నేరెళ్ల వెంకటేశ్వరరావు (55) వడదెబ్బ సోకి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పెనుబల్లి మండలం రామచంద్ర రావు బంజర గ్రామంలో మంగళవారం చెల్లెలు ఇంటికి వచ్చాడు. అదే రోజు కేదబ్బూ చౌడవరం గ్రామంలోని తన కూతురి ఇంటికి చేరుకున్నాడు. కూతురు ఇంటికి చేరుకుని వాంతులు చేసుకొని అస్వస్థకు గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.



## ఐదుగురు పేకాటరాయళ్ళ అరెస్టు

నేలకొండపల్లి, జూన్ 16 ప్రభాతవార్త :

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ నందు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు మంగళవారం నేలకొండపల్లి పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి ఐదుగురు పేకాటరాయళ్ళను అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి పేక ముక్కలు, రూ.3వేలు నగదు, మూడు బైకులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

I, Nagothu Rajeshweri, W/o Nagothu Asirvadha Raju, R/o 7-149, Sarapaka(V), Burgam pahad(M, Bhadradri Kotha gudem District, Telangana-507128, changed my name to Nagothu Rajeshwari. Hence forth,I shall be known as Nagothu Rajeshwari for all purposes.

# రైతాంగానికి శాశ్వత పరిష్కారం దోమల వాగు మినీ రిజర్వాయర్

## - దోమలవాగు మినీ రిజర్వాయర్‌కు శ్రీకారం

## - యూటీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయం భూమిపూజ



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** రైతాంగానికి సాగునీటి శాశ్వత పరిష్కారానికి



దోమల వాగు మినీ రిజర్వాయర్ నిర్మాణం అని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండలంలోని దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసే పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. నకిరేపేట గ్రామ పరిధిలో సీతారామ కాలువ నుంచి దోమలవాగుకు గోదావరి జలాల మళ్లింపునకు నిర్మించనున్న యూటీ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్‌గా తీర్చిదిద్ది రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు. రూ.20 లక్షల వ్యయంతో యూటీ నిర్మాణం చేపడుతున్నామని, దీని ద్వారా సీతారామ కాలువ నీరు నేరుగా దోమలవాగుకు చేరుతుందని వివరించారు. అశ్వాపురం, బూర్గంపహాడ్ మండలాల్లోని ప్రతి ఎకరానికి సీతారామ కాలువ ద్వారా గోదావరి జలాలు



అందించేందుకు కృషి చేస్తున్నామని, రైతుల సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆయన స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే వ్యవసాయ రంగం అభివృద్ధితో పాటు భూగర్భ జలాలు పెరిగి రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# సర్ ప్రక్రియపై శిక్షణ విజయవంతం

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదేశానుసారం సర్ ప్రక్రియ ఈ నెల 24 నుండి ప్రారంభమవుతున్నందున సంబంధిత బిఎల్వోలు బిఎల్ఓ సూపర్వైజర్లు చేపట్టవలసిన కార్యాచరణ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని భద్రాచలం తహసిల్దార్ తోట రవికుమార్ అన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాచలం మండలంలోని 44 మంది బిఎల్వోలు మరియు బిఎల్ఓ సూపర్వైజర్లకు సర్ ప్రక్రియలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఏ విధంగా నమోదు చేయాలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24 నుండి సర్ ప్రక్రియ ప్రారంభమవుతున్నందున సంబంధిత బిఎల్వోలు మీ పరిధిలోని అర్హులైన ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి ఇనుమరేషన్ ఫారం అందించి అట్టి ఫారం తప్పనిసరిగా తప్పులు లేకుండా ప్రతి ఒక్కరి ఓటర్లకు సంబంధించిన ఆధారాలు పూరించిన తర్వాత ఎన్యుమరేషన్ ఫారం తీసుకోవాలని ఈ నమోదు ప్రక్రియ ఒక నెల రోజులలో పూర్తి చేయాలని బిఎల్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిటి ధనియాల వెంకటేశ్వర్లు మరియు బిఎల్వోలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

దుమ్ముగూడెం ప్రభాతవార్త :





మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద ఎంపీపీఎస్ పాఠశాలలో స్థానిక సర్పంచ్ పర్శిక తులసమ్మ చేతులమీదుగా విద్యార్థులకు మంగళవారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు ఉన్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బిక్కులాల్ అంగన్వాడి టీచర్ నాగమణి పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## - దుమ్ముగూడెం మండలంలో పలు పాఠశాలల్లో

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు మండల పరిధిలోని పర్ణశాలలో జెడ్ వీరభద్రపురంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్నకు అభిషేకం.. రామయ్యకు కల్యాణం

భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవారం దాసాంజనేయస్వామి వారి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

# న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులివ్వాలి: ఆల్ ఇండియా లాయర్స్

## - యూనియన్ భద్రాచలం యూనిట్ డిమాండ్

భద్రాచలం,క్రైమన ప్రభాతవార్త:



బార్ కౌన్సిల్లో నమోదైన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులివ్వాలని ఐలూ రాష్ట్ర కమిటీ సభ్యులు టి.చైతన్య డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 20న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ, తెలంగాణ రాష్ట్ర కమిటీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. అందుకు సంబంధించిన కరపత్రాలను భద్రాచలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ ఆవరణలో మంగళవారం న్యాయవాదులతో కలిసి ప్రదర్శించారు. ఈ ధర్నా కార్యక్రమానికి భద్రాచలం బార్ అసోసియేషన్ నుంచి న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా భద్రాచలం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు బండారు అరుణ్ చంద్, పాయం రవివర్మ, జిల్లా కమిటీ సభ్యులు యు గౌతమ్ కుమార్, సీనియర్ న్యాయవాది యం కిషోర్, న్యాయవాదులు ఎ అంజిలి కుమారి, శివకృష్ణ, కోరాడ శ్రీనివాస రావు, విజ్జగిరి రవితేజ, సౌజన్య, పి మధుబాబు, లక్ష ్మణ్ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో సమస్యలు పరిష్కరించండి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండల పరిధిలోని దబ్బనూతల గ్రామపంచాయతీలో నెలకొన్న ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ తామ బాలరాజు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకు ఒక వినతిపత్రం సమర్పించారు భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పలువురు వార్డు సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు గ్రామపంచాయతీలో నెలకొని ఉన్న సమస్యలను ఎమ్మెల్యేకు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోట రమేష్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

# భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తి జన్మదిన వేడుకలు

భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:



భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వి శివనాయక్ జన్మదిన వేడుకలు మంగళవారం భద్రాచలం కోర్టు ఆవరణలో వేద పండితుల ఆశీర్వచనంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగాకోర్టు ఆవరణలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిగా శివనాయక్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గాభవాని, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసా చారి, జాయింట్ సెక్రెటరీ తాతా లలిత, కోశాధికారి దన్నాన రాము, లేడీ రిప్రజెంటేటివ్ ఎం తరుణి, సీనియర్ న్యాయవాదులు ఎంవి రమణారావు, గోడపర్తి నాగరాజు, రావి రామ్మోహన్, ఆర్. జయరాజ్ పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై రైతులకు అందించాలి**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజాపంథా) నేతల డిమాండ్**

*నేలకొండపల్లి జూన్ 16 (ప్రభాతవార్త) :*

వ్యవసాయ సీజన్ ప్రారంభమై నెల రోజులు అవుతున్న రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మండల



కమిటీ ఆధ్వర్యంలో మంగళవారంనేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం, బందెల వెంకయ్య, తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ రైతులను ముంచేటువంటి మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి 750 మంది రైతులను బలి తీసుకుందన్నారు. హిందూ ఫాసిజం ఒకపక్క, కార్పొరేట్ అనుకూల విధానాలతో డబల్ ఇంజన్ సర్కారు ముందుకు పోతుందని వారు విమర్శించారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పూర్తిగా తగ్గించి వాటి ధరను విపరీతంగా పెంచిందని విమర్శించారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని వారు మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయిన తర్వాత యుద్ధం పేరు చెప్పి పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ . నిత్యవసర వస్తువుల రేట్లు పెంచడం మూలంగా సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రం నిరుద్యోగుల కోసం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం అత్యంత బాధాకరమని చెప్పారు. బిజెపి పాలనలో కార్పొరేట్లు బలపడి దేశాన్ని శాసించి స్థాయిలో ఉన్నాయని వారు విమర్శించారు. రాష్ట్రంలో రుణమాఫీ కాని రైతులు లక్షలాదిగా ఉన్నారని వారి రుణాలను వెంటనే మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. పండిన పంటలు నెలల కొద్దీ మార్కెట్లో కాపలా ఉండాల్సిన పరిస్థితి రైతులకు వచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పందా ) నేలకొండపల్లి మండల కార్యదర్శి చిర్రా భిక్షం, నాయకులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు,దామల రామదాసు, ఎల్లమ్మ, సుగుణ. పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య ను వినియోగించుకోండి

*నేలకొండపల్లి, జూన్ 16 (ప్రభాతవార్త):*

ప్రభుత్వ విద్యను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని మంగాపురంతండా గ్రామ సర్పంచ్ ధీరావత్ అశోకరాణి వెల్లడించారు. మంగళవారం మంగాపురంతండా గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ ను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ధీరావత్ అశోకరాణి మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను విద్యార్థులు అందుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమె చెప్పారు. ప్రవేట్ పాఠశాల మోజు లో పడి పిల్లల జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుమాదారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, రాజారాంపేట సొసైటీ చైర్మన్ ధీరావత్ బాలాజీ, మంగాపురంతండా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నందిగామ ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డొంక దారి మరమ్మతులకు 15వేల రూపాయల ఆర్థిక సహాయం

*కారేపల్లి జూన్ 16 (ప్రభాత వార్త)*

స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సూచన మేరకు, ఎర్రబోడు - బురుగుకుంట డొంక దారికి మట్టి వేయుటకు కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు 5 వేలు నర్సింగ్ శ్రీనివాసరావు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారుఅదేవిధంగా ఎర్రబోడు సర్పంచ్ ఈసాల అలివేలు మంగ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కడియాల రమాదేవి



సుధాకర్ లు సంయుక్తంగా 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత గుడిపూడి తిరుమలరావు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కొన్ని స్థానిక సమస్యల పరిష్కారంలో దాతల సహకారం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. క్రమంలో ముందు ఉంటూ తన వంతు సహకారం మండల ప్రజలకు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పాటు ఉచిత బస్సు విద్యుత్ లాంటి ఎన్నో పథకాలు తో వందలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కుల కుమార్ , నర్సింగ్ శ్రీనివాస్ కడియాల సుధాకర్ ఈసాల నాగేశ్వరరావుభుక్యా వెంకన్న వాంకుడోత్ హతియా , భూక్య బాలు వాంకుడోత్ సురేష్ కుమ్మరి నవకిషోర్ వాంకుడోత్ వీరేందర్ వాంకుడోత్ సుశాంత్ రెడ్డిబోయిన శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పింజరమడుగులో మంచినీటి బోరు ను ప్రారంభించిన దేగల రాంబాబు

*కామేపల్లి, జూన్ 15 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం పింజరమడుగు ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన మంచినీటి బోరును డివైఎఫ్ఐ మండల నాయకులు దేగల



రాంబాబు మంగళవారం ప్రారంభించారు.కాలనీవాసులు తాగు నీటి కోసం ఇబ్బందులు పడకుండా క్రిస్టియన్ సంస్థ ఆధ్వర్యంలో మంచినీటి బోరును నిర్మించి ప్రారంభించడం జరిగిందని రాంబాబు తెలిపారు.బోరు నిర్మాణ విషయంలో దేగల రాంబాబు చూపిన కృషి, పట్టుదలను కాలనీ వాసులు ఈ సందర్భంగా ప్రశంసించారు.మరికొన్ని బోర్లు కూడా క్రిస్టియన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రాంబాబు తమవంతుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తన కంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొం దారు.ఈ నేపథ్యంలో అందరి మన్ననలను చూరగొంటున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,స్థానికులు కిన్నెర రామ చంద్రయ్య, కిన్నెర రాంబాబు, బొడ్డు తిరుమలి, కిన్నెర అచ్చయ్య, మహిళలు,క్రిస్టియన్లు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంకులను మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించినసుడా చైర్మన్ పువ్వాల, తోటకూరి శివయ్య, ఏపూరి మహేంద్ర కుమార్**

*కామేపల్లి, జూన్ 16 (ప్రభాతవార్త):*

ఖమ్మం జిల్లా కలెక్టర్ ను సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, ఏపూరి మహేంద్ర కుమార్



మంగళవారం కలిశారు.కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలోఓవర్ హెడ్ మంచినీ ట్యాంక్ ను మంజూరు చేయాలని విన్నవించారు.అదే విధంగా ఊట్కూర్ ఎస్టీ కాలనీలో ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంక్ ను మంజూరు చేయాలని విన్నవించారు.ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సిఫారస్ లెటర్ ను కలెక్టర్ కు వారు అందజేశారు.దీంతో కలెక్టర్ స్పందించి అందుకు సంబంధించిన అంచనాలను తయారు చేయాలని ఆర్ డబ్ల్యుఎస్ ఖమ్మం ఎస్ ఈ ని ఆదేశించారు.

## కార్పొరేట్ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం పోరాడాలి ..

**- వ్యవసాయాన్ని, రైతులను కాపాడుకుందాం: ఏఐకేఎంఎస్ పిలుపు**

**ములకలపల్లి, జూన్ 16 (ప్రభాతవార్త):** దేశంలో వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు పిలుపునిచ్చారు. ములకలపల్లి మండలంలోని గుట్టగూడెం గ్రామంలో సోమవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు ఈ మేరకు పిలుపునిచ్చారు. సమావేశానికి ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఎస్.కె. ఉమర్, జిల్లా అధ్యక్షులు కల్తి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. రైతులు ఏడాది పాటు పోరాడి రద్దు చేయించిన మూడు వ్యవసాయ చట్టాలను మళ్లీ అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు.నూతన విద్యుత్ చట్టం ద్వారా వ్యవసాయ బావులకు స్మార్ట్ మీటర్లు అమర్చి రైతులపై అదనపు భారం మోపుతున్నారని విమర్శించారు. అలాగే కొత్త విత్తన చట్టాల ద్వారా విత్తనోత్పత్తి, పంపిణీ వ్యవస్థను బడా కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.గ్రామీణ పేదలకు అండగా నిలుస్తున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వివిధ నిబంధనల పేరుతో బలహీనపరుస్తోందని నాయకులు పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ పాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తున్నారని, దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్ అనుకూల విధానాలు, ప్రజా వ్యతిరేక చట్టాలు రద్దయ్యే వరకు రైతులు, కార్మికులు, ప్రజలు ఐక్యంగా ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయిల వరకు రైతాంగాన్ని చైతన్యపరుస్తూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.సమావేశంలో జిల్లా కోశాధికారి రామ్మూర్తి, మండల కార్యదర్శి నవల్ల ఆదినారాయణ, నాయకులు సురేష్, దుబ్బాక వెంకటేశ్వర్లు, ముదిగొండ మల్లయ్య, రమేష్, కుంజా కృష్ణ, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**డాక్టర్ శ్రీదేవి**

*కామేపల్లి, జూన్ 16 (ప్రభాతవార్త):*

వర్ష కాలం లో కీటకాల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు, కలుషిత నీటి ద్వారా వచ్చే వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డాక్టర్ శ్రీదేవి ప్రజలను కోరారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో పాల్గొన్న వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసర మైన వారికి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యపరమైన అంశాలపై అవగాహన కల్పించారు.డ్రై డే కార్యక్రమాలను పర్యవే క్షి ంచారు.గర్భిణీ మహిళల గృహాలను సందర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలు సుకున్నారు.పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పు చే యించుకోవాలని సూచించారు.సర్పంచ్ దారావత్ అనురాధ, హెచ్ ఈ ఒ కే.వెం కటేశ్వర్లు, వైద్య సిబ్బంది ఎం.లక్ష్మి కృ, సృజన కుమారి, అంజమ్మ, నవత, దేవి లలి తంబ,నాగమణి, ప్రభాకర్ ఆశా కార్యకర్తలు ఈ శిబిరంలో పాల్గొన్నారు.



## మైనర్ బాలికపై దాడి ఘటనలో నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

**పాల్వంచ టౌన్, జూన్ 16, ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసి, అనంతరం భవనం పై నుంచి తోసివేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడికి కఠిన శిక్ష విధించాలని విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పీ) పాల్వంచ మండలం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా పాల్వంచలో నిర్వహించిన సమావేశంలో విహెచ్‌పీ మండల ఉపాధ్యక్షుడు చల్లా లింగన్న మాట్లాడుతూ, బాలికపై జరిగిన ఘటన అత్యంత దారుణమైందని, నిందితుడిపై వేగవంతమైన విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత బాలిక వైద్య చికిత్సకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించాలని, కుటుంబానికి రూ.1 కోటి నష్టపరిహారం అందించడంతో పాటు కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో విహెచ్‌పీ మండల కార్యదర్శి దాసరి మాధవరావు, మండల సహ కార్యదర్శి వేములపల్లి ప్రవీణ్, పట్టణ కార్యదర్శి రంజిత్ పాల్గొన్నారు.




## నకిలీలను అరికట్టడంలో అధికారులు విఫలం...

**కొత్తగూడెం టౌన్, జూన్ 16 ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో జరుగుతున్న భయంకరమైన దోపిడీని అరికట్టడంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆరోపించారు. సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నకిలీ వ్యాపారులతో చేతులు కలిపి అమాయక రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ అనతికాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లోని ఎరువులు, పురుగుల మందుల వ్యాపారస్తులు ఎలా శతాధిక కోటీశ్వరులుగా మారుతున్నారని ప్రశ్నించారు. అమాయక రైతు సోదరుల రక్తాన్ని, మాంసాన్ని పిండి, వారి కష్టార్జితాన్ని దోచుకుంటూ లక్షలాది, కోట్లాది రూపాయల సామ్రాజ్యాలను కూడగట్టుకుని ఈ వ్యాపారులు ఆనందంగా జీవిస్తున్నారని మండిపడ్డారు. మరోపక్క అదే షాపుల్లో అప్పుల రూపంలో తెచ్చిన పురుగుల మందులు కొని, పంటలు పండక, అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు ఎందరో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతును శవంగా మారుస్తూ, వ్యాపారిని కోటీశ్వరుడిగా మారుస్తున్న ఈ నకిలీ కంపెనీలు ఏవి వీరికి ఈ ఆస్తులు ఎలా కూడుతున్నాయి దీని వెనుక ఉన్న నల్లధనం ఎక్కడిది అనే విషయాలపై ప్రభుత్వం తక్షణమే లోతైన పరిశీలన, అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు. అధికారుల కనుసన్నల్లోనే బినామీ దందా గిరిజన చట్టాలను, ఐటీడీఏ నిబంధనలను అపహాస్యం చేస్తూ గిరిజనేతరులు స్థానికుల పేర్లపై బినామీ లైసెన్సులు పొందుతుంటే వ్యవసాయ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. అసలు యజమానులు విదేశాల్లోనో, ఇతర రాష్ట్రాల్లోనో విలాసవంతమైన జీవితాలు



గడుపుతుంటే, ఇక్కడ ఏ మందు దేనికి వాడాలో తెలియని చదువురాని వ్యక్తులను తక్కువ జీతానికి సిబ్బందిగా ఉంచి దుకాణాలు నడుపుతున్నారన్నారు. జిల్లాలో ఇంత బహిరంగంగా నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా, వ్యవసాయ శాఖ అధికారులు కనీసం తనిఖీలు చేయకపోవడం వెనుక ఉన్న మతలబు ఏంటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాలం చెల్లిన మందులు, నకిలీ పత్తి, వరి, మిర్చి గింజలను రైతులకు అంటగడుతూ, తప్పుడు ఖాతా పుస్తకాలతో లక్షల రూపాయలు దండుకుంటున్నా అధికారులు కళ్ళు మూసుకుని కూర్చున్నారని దుయ్యబట్టారు. లైసెన్సుల వెరిఫికేషన్ చేయకుండా, అర్హత లేని సిబ్బందితో నడుస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోకుండా వ్యవసాయ శాఖ నిరక్ష్యంగా వ్యవహరించడం వల్లే రైతులు నిలువునా మునిగిపోతున్నారని ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, జిల్లాలోని అన్ని ఎరువులు, విత్తనాల దుకాణాలపై తనిఖీలు చేపట్టాలని, బినామీ లైసెన్సులను రద్దు చేయాలని కోరారు. నిరక్ష ్యంగా వ్యవహరించిన వ్యవసాయ శాఖ అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సేవాలాల్ సేనా ఆధ్వర్యంలో రైతాంగాన్ని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, శ్రీను నాయక్, ఆదినారాయణ, నాగరాజు నాయక్ పవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కలెక్టర్ పర్యటన

**- ఆళ్లపల్లిలో ప్రభుత్వ భూముల రక్షణకై జిల్లా కలెక్టర్‌కు 100కు పైగా వినతి పత్రాలు అందజేసిన ఆదివాసి సంఘాలు**

**- 484 ప్రభుత్వ భూమి 9260 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాదారుల చేతిలోనే**

**- కలెక్టర్ సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోతే ప్రజల మద్దతుతో ఉద్యమం తప్పదు**

**- మాజీ ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి ఆదివాసి సంఘాలు**





**ఆళ్లపల్లి జూన్ 16 ప్రభాతవార్త:** మారుమూల ఆళ్లపల్లి మండలాన్ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో విలువైన ప్రభుత్వ భూములను అక్రమ దారుల కబంధహస్తాల నుండి కాపాడాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసిల్దార్ జిల్లా కలెక్టర్ అంకిత్ 100కు పైగా వినతి పత్రాలు అందజేశారు. అనంతరం మాజీ ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి ఆదివాసి సంఘాలు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని ఎన్ని ఫిర్యాదులు చేసినా స్థానిక అధికారులు నిరక్ష ్యం వహించడంతో ప్రభుత్వ భూములు అన్యక్రాంతమైపోతున్నాయని తమ భూములు కామే రక్షి ంచుకోవాలని నిర్ణయించుకున్న స్థానిక యువత ప్రజా బాగా సామ్యంతో కలెక్టర్ గారికి స్వచ్ఛందంగా వినతి పత్రాల అందించే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఆళ్లపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 484 లో ఉన్న 9260 ఎకరాలు ప్రభుత్వ భూమిలో అలాగే రైతుల కోసం కేటాయించిన 20 ఎకరాల ఏఎంసి(ట్టి) గోదాం స్థలంలో ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని తెలియజేశారు. స్థానిక అధికారుల అండదండల వల్లే కబ్జాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు ప్రజా ప్రతినిధులు ఆదివాసి సంఘాలు తీవ్రంగా ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ప్రజా అవసరాలకు అభివృద్ధి పనులకు సెంటు భూమి కూడా మిగలదని ఆదివాసి సంఘ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి మాట్లాడుతూ 484 ప్రభుత్వ భూమి వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమి నిర్ధారణ చేసుకొని కంచవేసి ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని అక్రమణదారులపై అలాగే వారికి పరోక్షంగా సహకరిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వందలాది మంది ప్రజలు సంతకాలు చేసి ఫిర్యాదు చేసినప్పటికీ కలెక్టర్ అధికారుల తీరు మారకపోతే ఏ మాత్రం సహించేది లేదని ఆదివాసి సంగాల నాయకులు స్పష్టం చేశారు. తక్షణమే సమస్య పరిష్కరించకపోతే కలెక్టర్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోపోతే ప్రజల మద్దతుతో వేల సంఖ్యలలో ఉద్యమాన్ని మరింత వృద్ధుతం చేస్తామని అధికారుల జవాబు దారి తనాన్ని నిలదీస్తూ సమాచార హక్కు చట్టం(ష్టు) ద్వారా పెద్ద ఎత్తున దరఖాస్తులు చేయడంతో పాటు న్యాయపోరాటానికి భారీ బహిరంగ ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఆళ్లపల్లి భవిష్యత్తును కాపాడుకునే ఈ ధర్మ పోరాటంలో ప్రజలందరూ కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపాడు మాజీ సర్పంచ్ ఈశ్వరి, ఉపసర్పంచ్ నాగేష్, కృష్ణ ఆదివాసి నాయకులు వినోద్ సురేష్ పాపారావు కృష్ణ ప్రసాద్ విశ్వనాథం చంద్రకళ రాజేష్ వినోద్ సురేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

**ములకలపల్లి, జూన్ 16 ప్రభాతవార్త :**



అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ములకలపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ, మెచ్చా నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ములకలపల్లి మండలంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గ అభివృద్ధికి ఆయన సేవలు అవసరమని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి సాధించిందని, రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించిన ఆయన, ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. రైతు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చిన పాలన మళ్లీ రావాలని ఆకాంక్షి ంచారు. మెచ్చా నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుతూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండ్ర రాంబాబు, బండి కొమరయ్య, పుష్పాల చంద్రరావు, శనగపాటి సీతారాములు, గంగవరపు సుధాకర్, దేవబత్తిని చిట్టిబాబు, సున్నం బాబురావు, కొండ్రు సుందర్‌రావు, సర్పంచ్ భూక్య ధర్మ, ముదిగొండ శ్రీను, గడ్డం ఉదయ్, తాటి రవి, తాటి ప్రవీణ్, సూరం పుల్లారావు, పూరేటి నరసింహారావు, కుదప శివయ్య, వేముల సతీష్, ఊరబెద్ది వెంకన్న, చిటికె లక్షీ ్మకుమారి, కుంజా వెంకటేష్, కుంజా రాంబాబు, భూక్యానంద, బొర్రా సుధాకర్, కొండవీటి చంద్రశేఖర్, పుష్పాల సాయి, యలమంచిలి సునీల్, పుష్పాల హనుమంతు, సడియం అశోక్, ఊకే అశోక్, వాడే నరసింహారావు, సున్నం రాజు, పుష్పాల గోపి, పోడియం ప్రేమ్‌కుమార్, రింగు బాలకృష్ణ, బచ్చుల సురేష్, మీడియా మహేష్, పత్తి భిక్షం, గండూరి ప్రమోద్, తాళ్ల శ్రీను, కాంపాటి సొందు తదితరులు పాల్గొన్నారు.

## బేతాళపాడు గ్రామాన్ని సందర్శించిన ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 16:**



మండల పరిధిలోని బేతాళపాడు గ్రామాన్ని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్, వైరా నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి శ్రీజ మంగళవారం సందర్శించారు. రెండు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ల జాబితా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితా (సర్ సంసిద్ధత) కార్యక్రమాన్ని బీఎల్‌ఏలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా సర్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్లు కూడా బీఎల్‌ఏలకు సహకరించి వివరాలను అందించాలని అన్నారు. బీఎల్‌ఏలు ఇంటింటిని సందర్శించి పత్రాలను సేకరించి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటర్ల వివరాల మ్యాపింగ్‌లో తప్పులు లేకుండా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఏఎస్‌ఓ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి...

**- యాప్‌తో సంబంధం లేకుండా రైతాంగానికి మందు కట్టలు ఇవ్వాలి...**

**- రైతుల మొక్కజొన్న డబ్బులు వెంటనే అకౌంట్‌లో వేయాలి...**

**- ముఖ్య కార్యకర్తల సమావేశంలో లింగాల..**



**చింతకాని ప్రభాతవార్త జూన్ 16:**

ఖరీఫ్ సీజన్ మొదలైందున రైతులకు పెట్టుబడి సహాయం గా రైతు భరోసా విడుదల చేయాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రోజు తెలిపారు మండల పరిధిలోని నాగలవంచ గ్రామంలోని వంకాయలపాటి లచ్చయ్య నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా లింగాల మాట్లాడుతూ యాప్ తో సంబంధం లేకుండా రైతులకు మందుకట్టలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు రైతులను ఇబ్బంది పెట్టకుండా మొక్కజొన్నల డబ్బులు వెంటనే అకౌంట్లో జమ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మంకెన రమేష్ మాజీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు,మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య,మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్ నాయకులు గడ్డం శ్రీను పిన్నెల్లి శ్రీనివాస్, సామినేని అప్పారావు, సర్పంచ్ లు, మాజీ సర్పంచులు చాపల మడుగు వీరబాబు, తిరుపతి కొండలరావు,కన్నీబోయిన కుటుంబరావు,సిలార్ సాబ్, డేవిడ్ ముఖ్యులు శెట్టి సురేష్,అంబటి వెంకటి,ముప్పిడి వెంకటేశ్వర్లు,తుమ్మలపల్లి శ్రీను, వనం నాగయ్య,కాటమనేని మహేష్ పచ్చగాని వీరబాబు, జావీద్,మదర్ సాబ్, నల్లమోతు రాంబాబు, నాదెండ్ల వెంకట్, మీరా సాబ్, షబ్బీర్, జలగబోయిన కృష్ణ, కోప్పూరి నవీన్, చలమయ్యతదితరులు పాల్గొన్నారు.




# ఉప సర్పంచ్ ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక..

**- అధ్యక్షుడు వంగూరి కార్యదర్శిగా బుచ్చిబాబు...**

**చింతకాని ప్రభాతవార్త జూన్ 16:**

మండలంలోని 26 గ్రామ పంచాయతీ ఉప సర్పంచుల నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నుకున్నారు మండలంలోని రాఘవపురం కోనపర్తి గోవిందరావు బృందా గార్డెన్లో ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా ఇంచార్జ్ అబ్బూరి ఉమామహేశ్వరరావు, మధిర నియోజకవర్గం ఇంచార్జ్ అంబటి శరత్ ఆధ్వర్యంలో చింతకాని మండలం ఉప సర్పంచ్ ల ఫోరాం నూతన కార్యవర్గం ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడుగా గాంధీనగర్ కాలనీకి చెందిన ఒంగురు రమేష్ ,ఉపాధ్యక్షుడిగా కోదుమూరు గ్రామానికి చిట్టి మోదు రాంబాబు తిమినేని పాలెం గ్రామానికి చెందిన ప్రధాన కార్యదర్శిగా కూచిపూడి బుచ్చిబాబు సహాయ కార్యదర్శిగా తంగిరాల మాధవి ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా పోట్ల సీతయ్య గోగుల నాగమణి బండి రమేష్ దొడ్డ వీరబాబు నరసింహారావు బసవపురం ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ సర్పంచ్ చెక్ పవర్ రద్దుకు సంబంధించిన వార్తలపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని ఆయన అన్నారు ఉప సర్పంచ్ హక్కులు వారి గౌరవాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు అలాగే 25 నిర్వహించిన చలో హైదరాబాద్ కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఉపసర్పంచ్ లకు నెలకు 5000 రూపాయల వార్డు సభ్యులకు 3000 రూపాయలు గౌరవ వేతనం ప్రకటించాలన్నారు ఉపసర్పంచులకు పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకమైనటువంటి కుర్చీ టేబుల్ ఏర్పాటు చేయాలని, చెక్కు పవర్ రద్దు పై వస్తున్న వార్తలను ఖండిస్తూ ప్రభుత్వం అధికారులు ప్రకటన విడుదల చేయాలని ప్రభుత్వం పనులు ప్రారంభం శిల పలకలపై ఉప సర్పంచ్ పేరు తప్పనిసరిగా పొందుపరచాలని ఉపసర్పంచ్ ఆత్మగౌరవం రాజ్యాంగబద్ధమైన హక్కులను ప్రభుత్వం పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఆయా గ్రామాల్లో ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.






# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..

**- తిరమలపురం సర్పంచ్ వీరబాబు వెల్లడి..**

**చింతకాని ప్రభాతవార్త జూన్ 16:**



కళ్లకు వెలుగు అందించి.. జీవితానికి వెలుగును ప్రజలందరికి కలుగజేయాలనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ చాపల మడుగు వీరబాబు తెలిపారు కంటికి వెలుగు అందరికీ ఓ వరం లాంటిదనీ అరుదైన ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకొని, మీ కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవలన్నారు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు.వాసన్ ఐ కేర్ హాస్పిటల్‌ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కంటి వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని రకాల కంటి పరీక్షలు అనగా దగ్గర చూపు, దూరపు చూపు, మొదలగు అన్ని రకాల కంటి పరీక్షలు జరిపి అవసరం ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని క్యాంపు నిర్వాహకులు వెల్లడించారు.

---

# చొప్పకట్లపాలెంలో కొత్త విద్యుత్ స్థంభం ఏర్పాటు

**బోనకల్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ప్రమాదకరంగా మారిన పాత విద్యుత్ పోల్ తొలగించి మంగళవారం ఉదయం కొత్త విద్యుత్ పోల్ ఏర్పాటు చేశారు. గ్రామంలో కొంకిమళ్ల వెంకటేశ్వర్లు ఇంటి ముందు స్థంభం పాడైపోయింది. గత కొన్నేళ్లుగా ఈ స్థంభం ప్రమాదకరంగా తయారైంది. వర్షం వచ్చినప్పుడు పోల్ ను తాకినప్పుడు షాక్ కొడుతోంది. ఈ విషయాన్ని దుడ్డు విజయ్ పంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్, ఉప సర్పంచ్ పల్లా కొండలరావులు బోనకల్ విద్యుత్ శాఖ అధికారులకు సమస్యను విన్నవించారు. స్పందించిన అధికారులు పోల్స్ కాంట్రాక్టర్ ను పంపించి సమస్యను పరిష్కరించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పోల్ ఏర్పాటుకు సంబంధించిన సహాయం అందించడంతో పాటు పోల్ ఒరగకుండా కాంక్రీట్ చేయించారు. మిగతా స్తంభాలతో పాటు అవసరమైన అదనపు స్థంభాలు వెంటనే వేయాలని ఉప సర్పంచ్ పల్లా కొండలరావు కోరగా కాంట్రాక్టర్ ప్రసాద్ స్పందిస్తూ త్వరలో గ్రామం మొత్తం స్థంభాలు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, గ్రామ బి.ఆర్.ఎస్ నాయకుడు కాటేపల్లి చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు బోయినపల్లి ముఖేష్, తుపాకుల నరేష్, కర్లపాటి బాలకృష్ణ, విద్యుత్ లైన్ మెన్ ఎం.డి.జమీర్ పాషా, పోల్స్ కాంట్రాక్టర్ ప్రసాద్, మల్టీ పర్పస్ వర్కర్స్ బోయన సుధాకర్, దరిశ రాము, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్ ఎస్సీ బాలికల వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభం

**బోనకల్, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సీ బాలికల వసతి గృహంలో 202627 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు బోనకల్ ఎస్సీ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారిణి జి వినోద తెలిపారు.ఎస్సీ తో పాటు ఎస్టీ, బీసీ,మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఆమె వెల్లడించారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వసతి, భోజన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులను కోరారు.వసతి గృహంలో చేరిన విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహార భోజనం,నాలుగు జతల దుస్తులు, నోట్ బుక్స్ , పదో తరగతి స్టడీ మెటీరియల్, బ్లాంకెట్, కార్పెట్, స్వెటర్, బ్లాక్ షూ, స్పోర్ట్స్ షూ, స్కూల్ బ్యాగ్, ప్లేట్, గ్లాస్, ట్రంక్ బాక్స్ తదితర సౌకర్యాలు పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా ఏడో తరగతి వరకు చదివే విద్యార్థులకు నెలకు రూ.175, ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు నెలకు రూ.275 చొప్పున సబ్బు, ఆయిల్ ఖర్చుల (సోప్ మనీ) నిమిత్తం ప్రభుత్వం అందజేస్తోందన్నారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ లైబ్రరీ, క్రీడా సామగ్రి, ప్రతినెల వైద్య పరీక్షలు, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ట్యూటర్ల సేవలు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను వసతి గృహంలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సంక్షేమ అధికారిణి వినోద సూచించారు. అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాల కోసం బోనకల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన గల హాస్టల్ లో లేదా సెల్ నెంబర్ 9866343466 లో సంప్రదించాలని ఆమె కోరారు

# షైన్ హై స్కూల్ యాజమాన్యంపై తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు గురి కావొద్దు

**- ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే మా షైన్ హై స్కూల్ లక్ష్యం**

**- పాఠశాల కరెస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా**



**బోనకల్, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా షైన్ హై స్కూల్ పనిచేస్తుందని పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా తెలిపారు.గత కొన్ని రోజులుగా స్కూల్ యాజమాన్యంపై నెలకొన్న పరిస్థితులపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.చివరి విద్యా సంవత్సరంలో కొంతమంది ఉపాధ్యాయులు వారి వ్యక్తిగత కారణాలతో బయటకు వెళ్లారనీ,వారి స్థానంలో ఆ సంవత్సరం చివరిలోని ఉపాధ్యాయులను నూతనంగా నియమించడం జరిగిందన్నారు.అలాగే తనతో పాటు పార్ట్నర్ గా ఉన్న యరమాల సంజీవరెడ్డికి తనకి మధ్య ఎలాంటి వివాదాలు లేవని,కేవలం చిన్నపాటి ఆర్థిక పరమైన అంశాల మధ్య కొంత గ్యాప్ వచ్చిందనీ,అవి కూడా పరిష్కరించుకోవడం జరిగిందన్నారు.మా షైన్ హై స్కూల్ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు గురికాకుండా,ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా మీ పిల్లలను షైన్ హై స్కూల్ కి పంపించాలన్నారు,వారి ఉజ్వల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం నుంచి 1వ తరగతి నుంచి 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రోబోటిక్స్ కోర్స్ ని తీసుకువస్తున్నామని అందుకు కావలసిన టీచర్లను కూడా తీసుకోవడం జరిగిందన్నారు,గత ఐదు సంవత్సరాలుగా మండలంలో పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానం సాధిస్తూ వస్తున్నామన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి స్థాయి ఉపాధ్యాయులతో క్లాసులు ప్రారంభించడం జరిగిందనీ,నూతన అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయనీ పాఠశాల కరస్పాండెంట్ అన్సర్ పాషా తెలిపారు.

# రాజీలేని పోరాటం చేస్తున్నది ఏఐటీయూసీ మాత్రమే

## - మీ పోరాటం దేనికోసమో ఐఎన్‌టీయూసీ వైఖరి స్పష్టం చేయాలి

## - నాయకులకు చిత్తశుద్ధి ఉంటే కార్మికుల సమస్యలపై పోరాడండి

## - ఐఎన్‌టీయూసీకి గుర్తింపు సంఘం హితవు



రుద్రంపూర్, జూన్ 16 ప్రభాతవార్త: డిపెండెంట్ ఉద్యోగాలు, సర్ఫేస్ పోస్టులు, రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రూ.56 వేల కోట్ల బకాయిలపై ఐఎన్‌టీయూసీ నాయకులు సమాధానం చెప్పాలని గుర్తింపు సంఘం నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం పివికే5 గని లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎఐటియుసి నాయకులు మాట్లాడుతూ... అండర్‌గ్రౌండ్ కార్మికులను సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లుగా మార్చే విషయంలో రాజీలేని పోరాటం చేస్తున్నది ఏఐటీయూసీ యూనియన్ మాత్రమేనని,కార్మికులను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలను ఇతర యూనియన్లు చేపట్టడాన్ని పీవీకే5 గని పిట్ కమిటీ తీవ్రంగా ఖండించారు. పీవీకే5 గనిలో జరిగిన ఐ ఎన్ టీ యు సి గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ యూనియన్ పై చేసిన విమర్శలను పిట్ కమిటీ ఖండించారు, ఐ ఎన్ టీ యు సి నాయకులు ఇకనుంచి పోరాటాలకు దిగుతామని చెప్పడం మంచిదే కానీ, అయితే ఆ పోరాటాలు ఐ ఎన్ టీ యు సి కి అనుబంధంగా ఉన్న ప్రభుత్వం పైన చేస్తారా,యాజమాన్యం పైన చేస్తారా, లేక ఇతర కార్మిక సంఘాల పైన చేస్తారా అనే విషయాన్ని ఐ ఎన్ టీ యు సి నాయకులు కార్మికులకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డిపెండెంట్ లకు నియామక పత్రాలు ఇప్పించడంలో ఐఎన్టీయుసి పాత్ర ఏమిటో చెప్పాలని, డిపెండెంట్ వారసుల నియామకాల కోసం ఏఐటీయూసీ అనేక పోరాటాలు చేసిన విషయం కార్మికులకు, డిపెండెంట్ లకు తెలుసని అన్నారు. అలాగే ఐఎన్టీయుసి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిల విషయంలో ఐఎన్టీయుసి నాయకులు తన వైఖరిని వెల్లడించాలని, అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి "మెడికల్ బోర్డును మేమే ఆపాము" అని చేసిన వ్యాఖ్యలపై కూడా ఐ ఎన్ టీ యు సి నాయకులు అభిప్రాయాన్ని చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీవీకే5 గనిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత ఇంటి పథకం విషయంలో "రెవెన్యూ మంత్రిగా నేనే సంతకం చేసి ఇస్తాను" అని ఇచ్చిన హామీ అమలుపై ఐ ఎన్ టీ యు సి నాయకులు మంత్రిని ప్రశ్నించాలని డిమాండ్ కోరారు. అదేవిధంగా టి బి జి కే ఎస్, బీజేపీ నాయకులు ప్రస్తావిస్తున్న 40 లక్షల టన్నుల బొగ్గు మాయం అంశంపై వాస్తవాలు వెలుగులోకి తేవాలని కోరారు,మణుగూరులో సర్ఫేస్ పోస్టులు తమ వల్లే వచ్చాయని చెప్పుకుంటున్న ఐ ఎన్ టీ యు నాయకులు, కొత్తగూడెం ప్రాంతంలో మాత్రం సర్ఫేస్ పోస్టులు ఎందుకు ఇప్పించలేకపోతున్నారో కార్మికులకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఐఈడి ప్రకారం కొత్తగూడెం భూగర్భగని కార్మికులకు 270 సర్ఫేస్ పోస్టులు ఇప్పించి భూగర్భ గని కార్మికులకు న్యాయం చేస్తే, ఐ ఎన్ టీ యు సి నిర్వహించే పాలాభిషేక కార్యక్రమంలో ఏఐటీయూసీ కండువాలతో పాల్గొని పాలాభిషేకం చేస్తామని తెలిపారు. ఏఐటీయూసీతో ఎలాంటి సంబంధాలు వద్దని ఐ ఎన్ టీ యు నాయకులు చెప్పడం హాస్యాస్పదమని, అది వారి వ్యక్తిగత అభిప్రాయమా లేదా కాంగ్రెస్ పార్టీ అభిప్రాయమా అనేది స్పష్టం చేయాలని కోరారు., ఐ ఎన్ టీ యు సి నాయకులు చేసే పోరాటాలు కార్మిక సమస్యల పరిష్కారానికి దోహదపడేలా ఉండాలని, ఇతర కార్మిక సంఘాలపై విమర్శలకు మాత్రమే పరిమితం కాకూడదని తెలిపారు,ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి భూక్య రమేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సందీప్ సెత్, పిట్ ఉపాధ్యక్షులు ఎస్.నాగేశ్వరరావు, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జ్ సాయి పవన్, సేఫ్టీ కమిటీ సభ్యులు రామచందర్, సురేందర్ రెడ్డి, సంజీవ్, ప్రశాంత్, హరికృష్ణ, ఈర్ల కృష్ణ, సురేష్, రవీందర్, రాజేష్, కోటేశ్వరరావు, మహేష్, రామారావు, కార మోహన్, మదనయ్య, ముబారక్, మేకల శీను, మహేష్, సంతానం తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఇంచార్జి ఎస్హెచ్ఓగా అఖిల

లక్ష్మీదేవిపల్లి, జూన్ 16 ప్రభాతవార్త: లక్ష్మీదేవిపల్లి మండలం ఇంచార్జ్ ఎస్ హెచ్ ఓ గా అఖిల మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం అదే స్టేషన్లో ఎస్సై 2 గా ఆమె విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఎస్ హెచ్ ఓ గా పూర్తి బాధ్యతలు నిర్వర్తించిన రమణారెడ్డి ని ఎస్పీ ఆఫీస్ స్పెషల్ బ్రాంచ్ కి బదిలీ చేయడంతో ఎస్సై 2 గా ఉన్న ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## పెద్దమ్మగుడి నూతన ఈవోగా ఎ.విజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



పాల్వంచ,జూన్ 16,ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం -జగన్నాధపురం గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నూతన కార్యనిర్వాహణాధి కారిగా (ఈవో) అద్దెంకి విజయ్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ శాఖ కమిషనర్, హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం వరంగల్‌లోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ పదోన్నతిపై పెద్దమ్మగుడికి గ్రేడ్1 కార్యనిర్వహణాధికారిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది నూతన ఈవోకు ఘన స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం అర్చకులు విజయ్ కుమార్‌కు వేదాశీర్వచనం అందించి,ఆలయ అభివృద్ధికి ఆయన సేవలు సఫలమవాలని ఆకాంక్షి ంచారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆలయ పరిపాలన,భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని విజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# అకడమిక్ ఇయర్ ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల పరిశీలన

పాల్వంచ టౌన్,జూన్ 16,ప్రభాతవార్త: కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాబోధన సజావుగా సాగేందుకు డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి స్థానిక కార్పొరేటర్లతో కలిసి పలు ప్రభుత్వ పాఠశాలలను సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి, వారి విద్యా అవసరాలపై ఆరా తీశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు.ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు తదితర సౌకర్యాలు ఎలాంటి జాప్యం లేకుండా ప్రతి విద్యార్థికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ మేయర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ సుగుణ రెడ్డి, 2వ డివిజన్ కార్పొరేటర్ మాలంపాటి భవిత,45వ డివిజన్ కార్పొరేటర్ నరేష్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నరహరి,మాలంపాటి కిరణ్, సిరిపురపు సాయి తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ పేరుతో మొక్క నాటండిపర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి

పాల్వంచ టౌన్,జూన్ 16,ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ,హరిత విస్తరణ మరియు విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్,జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో మొక్కను నాటడం) – సోయింగ్ టు గ్రోయింగ్ 2026" జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ కార్యక్రమానికి సంబంధించిన గోడ పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకుడు ఎస్. శంభు ప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి,దానిని సంరక్షి ంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా వచ్చేదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ,బాధ్యతాభావం పెరుగుతాయని పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి పర్యావరణ పోటీలో విద్యార్థులు,కళాశాల విద్యార్థులు,పరిశోధకులు, సాధారణ పౌరులు మొక్కల నాటకం,విత్తన బంతుల తయారీ, పర్యావరణ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని తమ ఫోటోలను అప్‌లోడ్ చేసి పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి, జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ సమన్వయకర్త బి.సంపత్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి




యు. ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి బి. సంపత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలు ఈ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొనేలా చర్యలు చేపడతామని తెలిపారు.పర్యావరణ పరిరక్షణను విద్యార్థుల దైనందిన జీవితంలో భాగంగా మార్చేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కల నాటకం చేపట్టి "హరిత భద్రాద్రి" నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. మరింత సమాచారం కోసం జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ సమన్వయకర్త బి. సంపత్ కుమార్‌ను సంప్రదించాలని సూచించారు.

## యువకుడు అదృశ్యం..

### - ఆచూకీ తెలిపాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి



పాల్వంచ టౌన్,జూన్ 16,ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం చంద్రాలగూడెం గ్రామానికి చెందిన కోర్స సునీల్ (22) అనే యువకుడు కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కోర్స రామారావు కుమారుడైన సునీల్ కోయ గిరిజన తెగకు చెందినవాడు.వ్యవసాయం వృత్తిగా చేసుకుంటున్న సునీల్ ఇటీవల ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.ఈ మేరకు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.సునీల్ ఆచూకీ తెలిసిన వారు వెంటనే పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.సురేష్‌ను 8712682053 నంబర్‌లో లేదా సునీల్ తండ్రి కోర్స రామారావును 8464063048 నంబర్‌లో సంప్రదించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ప్రజలు ఎవరైనా సునీల్‌ను గమనించినట్లయితే వెంటనే సమాచారం అందించి కుటుంబ సభ్యులకు సహకరించాలని పోలీసులు కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి

**- బడిబాటలో ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్**

**రఘునాదపాలెం,ప్రభాతవార్త,జూన్ 16:**





రఘునాథపాలెం మండలం లోని చిమ్మపూడి గ్రామ సర్పంచ్ నర్సి రెడ్డి మంగళవారం రోజున బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా బడి ఈడు వయసున్న పిల్లలందరినీ చిమ్మపూడి గల పాఠశాలకు పంపించాలని వీధి వీధి తిరుగుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ సన్నాహాకా సమావేశాన్నిఏర్పాటు చేస్తూ వివరించారు ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన, విద్య అందుతుందని, ఉచిత మధ్యాహ్నం భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, మరెన్నోఉచితంగా అందుతాయని అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యను పొందాలని గ్రామ సర్పంచ్ నర్సి రెడ్డి అందరికీ వివరిస్తూ బడిబాట కార్యక్రమాన్ని మొదలుపెట్టారు ఇందులో భాగంగ గ్రామ సర్పంచ్ కోటేరు నర్సి రెడ్డి, వార్డు సభ్యులు ఉల్లిబోయిన విష్ణుమూర్తి, గ్రామ పెద్దలు జోనబోయిన పాపులు, కోటిరెడ్డి, తోట మధు , ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రుక్మా మరియు తదితరులు పాల్గొని ఈ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ు




# ఏఐటియుసి నాయకుడు లక్ష్మీనారాయణకు మున్నూరు కాపు సంఘం చేయుత

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జూన్ 16:**

సిపిఐ సీనియర్ నాయకులు ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీ మ్నారాయణ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు శస్త్ర చికిత్స జరిగిందని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకున్న మున్నూరు కాపు సంఘం ప్రముఖులు ఆర్థికంగా చేయుత అందించాలని భావించి, కొంత మొత్తం మున్నూరు కాపు సంఘం తరఫున ఆర్థిక వనరులు సేకరించి మంగళవారం రోజు ఆసుపత్రిలో లక్ష్మీ మ్నారాయణ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, కాపు సంఘం ప్రముఖులు పొదుల రవికుమార్, పొన్నం వెంకటేశ్వర్లు, గుండాల కృష్ణ,( ఆర్ జె సి) శెట్టి రంగారావు,, పాలెపు రమణ, గీత వెంకన్న, శెట్టి భాస్కరు మదూరి పూర్ణచంద్రరావు, అన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని లక్ష్మీ మ్నారాయణ కి చేయూత ఇచ్చారు. ఆయన ఆసుపత్రిలో త్వరిత గతిన కోలుకోవాలని అందరూ ఆకాంక్షి ంచారు.



# సుడా చైర్మన్, కలెక్టర్‌తో మర్యాదపూర్వక భేటీ

**ఖమ్మం జూన్16, ప్రభాతవార్త:**

ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌ను సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుడా పరిధిలో చేపట్టాల్సి న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్‌కు అందజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజలకు మరింత మెరుగైన సేవల అందింపు, అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



# శాంతి భద్రతల పర్యవేక్షణలో అగ్రగామి సిఐ అశోక్ రెడ్డి

**- బ్రిక్స్ యూనియన్ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి**

**- యూనియన్ అధ్వర్యంలో సిఐకి ఘనసన్మానం**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 16:**

అశ్వాపురం మండలంలో శాంతి భద్రతలను పర్యవేక్షి ంచుటలో సీఐ గూడ అశోక్ రెడ్డి అగ్రగామి అని బ్రిక్స్ యూనియన్ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్ నందు మంగళవారం బదిలీ పై వెళ్తున్న సిఐ అశోక్ రెడ్డి కి యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు పైగా అశ్వాపురం మండలంలో విధులు నిర్వహించిన సిఐ అశోక్ రెడ్డి 24 గంటలు ప్రజలకు ఆపద అంటే అందుబాటులో ఉన్నారని,ఎక్కడ శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమైనా తనదైన శైలిలో వ్యవహరించి శాంతి భద్రతల కు ఎటువంటి ఆటంకం కలుగకుండా విధులు నిర్వర్తించారని అన్నారు.ఉద్యోగ నిర్వహణలో బదిలీ పై వెళ్తున్నందుకు కొంత బాధగా ఉన్నా వారు తమ పదవీ కాలం లో మరిన్ని ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాక్షి ంచారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తల్లపనేని కొండల్ రావు,గుర్రం రవీందర్, వడ్డంపూడి రాము, చిగురుపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మోనం వీడండి.. గొంతు ఎత్తండి..

**- ఆడ బిడ్డకు జరిగిన అన్యాయం కలసి పోరాడుదాం..**

**- కామాంధుడికి ఉరిశిక్ష ఒక్కడే సరైన శిక్ష**

**- శ్రీరక్ష ఆసుపత్రి డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు(జి. వి)**

**- సి జె ఐ కు సంతకాల సేకరణాలతో వినతిపత్రం**

**ఖమ్మం వైద్య విభాగం,జూన్16(ప్రభాతవార్త):**



ఖమ్మం పట్టణ ప్రజలు మోనం వీడి గొంతు ఎత్తాలని, ఒక ఆడబిడ్డకు జరిగిన అన్యాయం మరో ఆడబిడ్డకు జరగకుండా కామాంధుడికి ఉరి శిక్ష వేయాలని శ్రీరక్ష ఆసుపత్రి డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు(జి. వి )అన్నారు. రాపర్తి నగరంలో 12 ఏళ్ల చిన్నారిపై 49 ఏళ్ల కామందులు మహమ్మద్ గౌస్ అత్యాచారం చేసి భవనం పై నుండి తోసిణ చిన్నారి నిమ్స్ ఆస్తిలో చికిత్స పొందుతుందని, ఇలాంటి ఘాతకానికి పాల్పడిన కామాంధుడిపై ఫోక్స్వకేసు నమోదు చేసి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు.మంగళవారం నగరం లో ప్రముఖులతో పాటు ఇటు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,యువత,తల్లిదండ్రను కలసి భాదిత కుటుంబం కు న్యాయం చెయ్యాలని భారత ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి కి వినతిపత్రం కోసం సామాజిక వెత్త డాక్టర్ కడివెండి వేణుగోపాల్ సంయుత్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాపర్తి నగర్ లో జరిగిన సంఘటనలో అగైత్యానికి పాల్పడిన కఠిన మైనా శిక్ష విధించాలని 53డివిజన్ ప్రజలతో ముక్తాకంఠంతో డిమాండ్ చేశారన్నారు.

**- ఎట్టి పరిస్థిలో నిందుతుడిని వదలొద్దు...**

రాపర్తి నగర్ లో జరిగిన సంఘటన లో ప్రధాన నిందుతుడుని ఎట్టి పరిస్థితి లో బైయిల్ ఇవ్వొదని డాక్టర్ గోంగూర వెంకటేస్వర్లు డిమాండు చేశారు. అదేవిధంగా ఆ చిన్నారికి వైద్యం, ఉచిత విద్య తొ పాటు 20లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండు చేశారు. ఖమ్మం నగరంలో యువత చెడు మార్గంలో నడవకుండా పోలీస్ యంత్రంగం రాత్రి వేలలో పెట్రోలింగ్ గట్టిగా నిర్వహించాలని కోరారు.

**- నేర చరిత్ర పై నిఘా...**

ప్రస్తుతం ఖమ్మం నగరం లో జరుతున్న నేరాలపై పోలీస్ విభాగం నిఘా పెంచాలని డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు పోలీస్ అధికారులను కొరుకుంటున్నారు. నగరంలో నిర్మానుష ప్రాంతాలతోపాటు స్కూల్, ప్రతి కాలని కూడలి లో సి సి టి వి లు, 100 వీధి దీపాలు ఉండాలని డిమాండు చేశారు. అదేవిధంగా హెల్ప్ లైన్181,100 ప్రచారాన్ని షీ టీమ్స్ ద్వారా బలోపేతం చేయాలని కోరారు. లైంగిక నేరస్థులపై పోలీసులు మెగా ఏర్పాటు చేసి నేర చరిత్ర కలిగిన వారిని గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో గొల్ల మండల నరసయ్య, బాదం హేమంతరావు, ఆర్జె వెంకటేశ్వరరావు, కోట రామకృష్ణ, మనోహర్ రాజు, ప్రవీణు, జేమ్స్,బోడ్డ నారాయణరావు,సావా రమేష్,బాబు గంగాధర్ మానేపల్లి ప్రసాదు, మోనిక,చక్రి, స్త్రీలు,0 పిల్లలు విద్యార్థులు పెద్దలు పాల్గొన్నారు.



# నేడు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించనున్న కలెక్టర్

**కొత్తగూడెం, జూన్ 16 ప్రభాతవార్త:**

రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను ముందస్తుగా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ప్రారంభించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ ఫోన్‌లోనే యూరియా అవసరాన్ని నమోదు చేసి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని, బుకింగ్ అనంతరం జారీ అయ్యే బుకింగ్ ఐడీ ఆధారంగా సమీప ఎరువుల విక్రయ కేంద్రంలో యూరియాను పొందవచ్చని తెలిపారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంపొందించడంతో పాటు రైతులకు సకాలంలో యూరియా అందించడమే ఈ యాప్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు కోరారు.

# సీతారామ ప్రాజెక్ట్ ద్వారా అశ్వాపురం మండలానికి సాగునీటి వెలుగులు

- నిర్దేశిత గడువులోగా మారెళ్ళపాడు పనులు పూర్తి చేయాలి
- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు
- మారెళ్ళపాడు లిఫ్ట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 16:





తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సీతారామ ప్రాజెక్టు లో భాగంగా నిర్మిస్తున్న మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అశ్వాపురం మండలంలో సాగునీటి సరఫరా ద్వారా రైతుల కళ్ళల్లో వెలుగులు నిండనున్నాయని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం బి.జి కొత్తూరు గ్రామంలో సీతారామ పంప్ హౌస్ వద్ద నిర్మిస్తున్న మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు పనులలో పురోగతి, నిర్మాణంలో నాణ్యత, చేపడుతున్న సాంకేతిక చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు సాగునీరు త్వరితగతిన అందే విధంగా పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్ట్ పినపాక నియోజకవర్గ వ్యవసాయ రంగానికి జీవనాడిగా నిలుస్తుందని, ప్రతి ఎకరాకు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. అశ్వాపురం మండలంలోని సంద్రలబోడు, అమెర్ద గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాల చెరువులు, కుంటలకు సీతారామ ప్రాజెక్టు నీటిని అందించే విస్తరణ పనులకు అవసరమైన ప్రణాళికలు కూడా సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే పనులు ప్రారంభించి ఆయా గ్రామాలకు సాగునీటి సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు, తహసిల్దార్ సూర్య ప్రకాష్, మండల పరిషత్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగంటి బిక్షమయ్య, గాదె కేశవ రెడిన, ఒరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, తుక్కాని మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ లు సబ్కా పిచ్చయ్య, మచ్చా నరసింహారావు, ఏనిక ఉషారాణి, ఇర్పా కవిత, ఎట్టి నరేష్, కలివేటి సరిత, లంకమల్ల కొండలరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వేములపల్లి రమేష్, బట్టా సత్యనారాయణ, ఎం.డి. షర్ఫుద్దీన్, కాకా రాములు, చుంచు ఏకాంబరం, కొమరం భాస్కర్, ఆవుల రవి, తెల్లం వీరభద్రం, రావులపల్లి వెంకటనర్సయ్య, తూము వీరరాఘవులు, రనబోతుల రామిరెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, ఏనిక రవి, బరాజు సంపత్, మానాది వెంకన్న, రాగం మల్లయ్య, చెంచల రాము తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో సీఐ అశోక్ రెడ్డి సేవలు అభినందనీయం

- శివకామేశ్వరీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు
- బదిలీపై వెళ్తున్న సీఐ అశోక్ రెడ్డికి ఘన సన్మానం

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 16:



అశ్వాపురం మండలం లో రెండు సంవత్సరాలకు పైగా సిఐ గా విధులు నిర్వహించి బదిలీ పై వెళ్తున్న సీఐ అశోక్ రెడ్డిని దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్, శివకామేశ్వరీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దోసపాటి పిచ్చేశ్వరరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో అశోక్ రెడ్డి మండలం లో అందించిన సేవలు అభినందనీయమని, సీఐ అశోక్ రెడ్డి మండలంలో అన్ని వర్గాల ప్రజలతో శభాష్ అనిపించుకున్నారన్నారు. భవిష్యత్తు లో ఆయన కొత్త బాధ్యతల్లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని భద్రాద్రి రాముడు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలిపారు. సీఐ గా మండలం లో విధి నిర్వహణ లో దోసపాటి పిచ్చేశ్వరరావు సహకారానికి సీఐ కృతజ్ఞతలు తెలిపారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రజాభిప్రాయ సేకరణ

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 16;




అశ్వాపురం మండలంలోని మామిళ్లవాయి రెవెన్యూ గ్రామ పరిధిలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ లో లెవల్ క్రాసింగ్ (ఎల్‌సీ) నెం.28 వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి నిరభ్యంతర ధృవీకరణ పత్రం (ఎన్ఓసి)జారీ అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో తహసీల్దార్ సూర్య ప్రకాష్, సర్పంచ్ మడకం మూలమ్మ, రైల్వే శాఖ సీనియర్ ఇంజనీర్(పాత్ వే)లు గ్రామసభ కు హాజరైన ప్రజల తో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రజల రాకపోకలకు కలిగే సౌలభ్యం, భద్రతా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, వినతులను వెల్లడించగా వాటిని సంబంధిత అధికారులు నమోదు చేసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ప్రతినిధులు, మండల సర్వేయర్, గిర్దావర్ లీలావతి, గ్రామపంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీఐ అశోక్ రెడ్డికి ఘన సన్మానం

- ప్రజలు మన్ననలు పొందిన సిఐ అశోక్ రెడ్డి
- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్ వెలడ్డి

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 16:

అశ్వాపురం పోలీస్ స్టేషన్ సిఐ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న గూడా అశోక్ రెడ్డి కి మంగళవారం అశ్వాపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అశ్వాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెలమ రాజేందర్ మాట్లాడుతూ, సిఐ అశోక్ రెడ్డి సుమారు రెండున్నర సంవత్సరాల పాటు అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ, నేరాల అరికట్టడం, ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. అదేవిధంగా ప్రజల సమస్యల పట్ల సానుకూల దృక్పథంతో స్పందిస్తూ పోలీస్‌ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. మండలంలో జరిగే వివిధ ప్రభుత్వ, సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిగా గుర్తింపు పొందారని అన్నారు...సీఐ అశోక్ రెడ్డి సేవలను గుర్తిస్తూ ప్రెస్ క్లబ్ తరఫున ఘన సన్మానం నిర్వహించడం ఆనందంగా ఉందని, ఆయన భవిష్యత్ బాధ్యతల్లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు గోపీనాథ్, లెనిన్, సుధీర్, అర్జున్, కోటి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీటీపీఎస్ సీఈని కలిసిన బీసీ కులాల జేఏసీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16:



భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బీ టీ పీ ఎస్ ) సీఈ బిచ్చన్నను మంగళవారం మణుగూరు మండల బీసీ కులాల జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. బిచ్చన్న చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పేదల పట్ల ఆయనకున్న అంకితభావం, సేవా కార్యక్రమాలు, ఉద్యోగుల పట్ల చూపే నిబద్ధత, ఆయనలోని మానవత్వాన్ని కొనియాడుతూ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ కులాల జేఏసీ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బుర్ర సోమేశ్వర్ గౌడ్, మణుగూరు మండల బీసీ కులాల జేఏసీ నాయకులు పొదిల వీరబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ రద్దును ఉపసంహరించుకోవాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 16:



కొత్తగూడెం సింగరేణి ఆసుపత్రి ప్రత్యేక వైద్య శిబిరాలకు వెళ్లే రోగులు, ఎస్కార్ట్‌లకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను రద్దు చేయడం సరికాదని, ఆ నిర్ణయాన్ని యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మణుగూరు సింగరేణి ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఆయన అలవెన్స్ నిలిపివేత వల్ల రోగులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్, 2డి ఎకో టెక్నీషియన్, ఆర్థోపెడిక్ వైద్యులు లేకపోవడం మందుల కొరత వంటి సమస్యలను రోగులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలన్నింటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# యూరియా అందుబాటులోకి డిజిటల్ సేవలు

**- ఫెర్టిలైజర్స్ యూరియా యాప్‌పై రైతులకు అవగాహన**

**ఇల్లందు, జూన్ 16, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్స్ యూరియా యాప్‌పై మంగళవారం మండలంలోని చల్లసముద్రం రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ యాప్ ద్వారా రైతులు తమ ప్రాంతాల్లో యూరియా లభ్యత, స్టాక్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. ఎరువుల కోసం రైతులు అనవసరంగా తిరగాల్సిన అవసరం లేకుండా సమయం, ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు. యాప్ అమలుతో ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరిగి



బ్లాక్ మార్కెట్ విక్రయాలను అరికట్టేందుకు దోహదపడుతుందని చెప్పారు. రైతులకు అవసరమైన సమయంలో యూరియా అందుబాటులో ఉండేలా ఈ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుందని వివరించారు. ఈకార్యక్రమంలో ఏడీఏ లాల్ చంద్, ఏఓ సతీష్, ఏఈఓ సందీప్, ఫెర్టిలైజర్ డీలర్లు సోమసుందర్, జనార్ధన్, గణేష్, రామలింగాచారి, బాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# చిన్నారుల ప్రతిభకు నృత్య శిక్షణ తోడ్పాటు

**- ఉచిత డాన్స్ శిక్షణ అభినందనీయం: ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఇల్లందు, జూన్ 16, ప్రభాతవార్త:**

వేసవి కాలంలో చిన్నారులకు ఉచిత నృత్య శిక్షణ అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో బ్లూ మూన్స్ డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నృత్యం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మాట్లాడుతూ క్రీడా, సాంస్కృతిక శిబిరాలు చిన్నారుల



సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందిన చిన్నారులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ వంశీ, కాంగ్రెస్ నాయకులు దొడ్డ డానియల్, జీవి భద్రం, సర్పంచ్ చందావత్ రమేష్ బాబు, ఈసం నరసింహారావు, నిర్వాహకులు పొదిల శ్యామ్, రవితేజ, శశి తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు

**- వ్యాపారస్తులు లైసెన్సులను కలిగి ఉండాలి**

**- నాణ్యత ప్రమాణాల ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరమైన చర్యలు**

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 16,(ప్రభాతవార్త):**

భారత ఆహార భద్రత ప్రమాణాల అథారిటీ(ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్) అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించింది. ప్రజావాణిలో(గ్రీవెన్స్) అందిన ఫిర్యాదు మేరకు ఫుడ్ సేఫ్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారి శరత్ ఆధ్వర్యంలో సిబ్బందితో బేకరీలు దుకాణాలు హోటల్లో మంగళవారం తనిఖీ నిర్వహించామని తెలియజేశారు. వ్యాపారస్తులు ఎవరికీ కూడా లైసెన్సులు, రిజిస్ట్రేషన్సులేవని. జిల్లా అధికారి శరత్ వెల్లడించారు. దుకాణదారులు మూడు రోజుల్లో లైసెన్సులు రిజిస్ట్రేషన్లు పొందెందుకు గడువిచ్చామన్నారు. లైసెన్సులు



పొందనిఎడల చట్టపరమైన చర్యలు గైకొంటామన్నారు. ఆహార నమూనాలను సేకరించామని. ప్రయోగశాలకు పంపి ఆహారం నాణ్యత, కల్తీ, భద్రతా ప్రమాణాలను పరీక్షించి. ఆహార వ్యాపారులు ప్రజల ఆరోగ్య రక్షణలో పరిశుభ్రత. నాణ్యత. భద్రతాప్రమాణాల ఉల్లంఘనకు పాల్పడితే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ ప్రకారం చర్యలు చేపడతామన్నారు. తనిఖీలో ల్యాబ్ టెక్నీషియన్ బి ప్రవీణ్ కుమార్, శాంపుల్స్ టేకర్ చందు, ఉమామహేష్ ,సాయి, విజయ్ తదితర సిబ్బంది ఉన్నారు.

# రాజారావు మృతికి మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు నివాళి

**ములకలపల్లి, జూన్ 16 ప్రభాతవార్త :**

మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఖిదిశఖి దినపత్రిక రిపోర్టర్ ఇనుకుర్తి రామాచారి తండ్రి రాజారావు మృతి పట్ల అశ్వారావుపేట, బూర్గంపహాడ్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ ప్రథమ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం జగన్నాధపురంలోని రామాచారి నివాసానికి వెళ్లిన ఆయన, స్వర్గీయ రాజారావు పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజారావు ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి



ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాసరావు, పోతుగంటి లక్ష్మణ్, బండి కొమరయ్య, సుభాని, రాంబాబు, రఫీ, చారి, తోట కొండా, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు. జర్నలిస్టు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి ..

**- క్షేత్రస్థాయిలో సర్వేను పరిశీలించిన ప్రత్యేక అధికారి బి. నాగలక్ష్మి..**

**- ఇంకుడు గుంతల నిర్మాణాల తనిఖీ**

**ములకలపల్లి, జూన్ 16 ప్రభాతవార్త :**

మండలంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి (సీఈఓ ), అశ్వారావుపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి ్మ అధికారులను ఆదేశించారు. ములకలపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిపై మంగళవారం ఆమె అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మాదారం గ్రామ పంచాయతీలో ఆమె క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకుని, ప్రస్తుతం గుడిసెల్లో నివాసముంటున్న అర్హులైన లబ్ధిదారుల సర్వే ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పరిధిలో మురుగునీటి కాల్వల (డ్రైనేజీ) చివర నిర్మించిన ఇంకుడు గుంతల (సోక్ పిట్స్) పనులను సిఇఒ నాగలక్ష్మి ్మ తనిఖీ చేశారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా మురుగునీటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు మండల పంచాయతీ అధికారి రమేష్, హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# సీలింగ్ భూములపై భూస్వాముల ఆక్రమణలు నిలిపివేయాలి

**ఇల్లందు అర్బన్, జూన్ 16, ప్రభాతవార్త:**



మామిడిగుండాల ప్రాంతంలోని సీలింగ్ భూములపై భూస్వాముల ఆక్రమణలను తక్షణమే నిలిపివేసి, పట్టాలు పొందిన భూములకు హద్దులు చూపించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మామిడిగుండాల భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది ఆదివాసీలు, గిరిజనులు ఇల్లందులో ఆందోళన చేపట్టారు. కొత్త బస్టాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ గోవింద్ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు, భూపోరాట కమిటీ కన్వీనర్ ఎట్టి వీరభద్రం మాట్లాడుతూ, ఇల్లందు మండలం మామిడిగుండాల ప్రాంతంలో దొరల ఆధీనంలో ఉన్న 4,850 ఎకరాల భూమిలో 2,800 ఎకరాలను సీలింగ్ కింద ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తెలిపారు. సుమారు 40 సంవత్సరాల క్రితం ప్రతి ఆదివాసీ, గిరిజన కుటుంబానికి ఐదు ఎకరాల చొప్పున ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందన్నారు. అదేవిధా ఉన్న ఈ భూములను మామిడిగుండాల, రాజ్యాతండా, చావలవారిగుంపు, బోటిగుంపు, మేడికుంట, సువర్ణపురం, ధనియాలపాడు, బాలాజీ తండా, సేవ్యా తండా గ్రామాలకు చెందిన ప్రజలు సాగుకు అనుకూలంగా మార్చుకుని జీవనోపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. అయితే గత వారం రోజులుగా నెమరగొమ్ముల శ్రీనుబాబు, ఉమామహేశ్వరరావు, శ్యామసుందర్‌రావు అనే భూస్వాములు ట్రెంచ్‌లు తవ్వించి చట్టవిరుద్ధంగా భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఆదివాసీల భూములను ఆక్రమించేందుకు యత్నిస్తున్న భూస్వాములపై కేసులు నమోదు చేయాలని, సీలింగ్ భూములకు హద్దులు నిర్ధారించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వం, అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ కాసింకు వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన తహసీల్దార్, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మామిడిగుండాల సర్పంచ్ ఎట్టి రమణ, మాజీ సర్పంచ్ కుంజ కృష్ణ, భూపోరాట కమిటీ సభ్యులు, అఖిలపక్ష నాయకులు ముక్తి సీతారాములు, ఈసం భద్రయ్య, జబ్బా అంజయ్య, బానోత్ వెంకన్న, ఆంగోత్ ఆంజనేయులు, నూనావత్ రాందాస్, చింత భాస్కర్, మోకాళ్ల పొట్టయ్య, సూర్ణపాక రాంబాబు, ఈసం బొజ్జయ్య, తోలేం నరేష్, సూర్ణపాక ప్రభాకర్, సూర్ణపాక మోహన్‌రావు, సూర్ణపాక జంపయ్య, దారావత్ రవి, గుగులోత్ బాలు, గుగులోత్ ధర్మ, కొసనోత్ లాలుప్రసాద్, మమత, యదల్లపల్లి సత్యం, పొడుగు నరసింహారావు, సూర్ణపాక నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, నరాటి వెంకటేశ్వర్లు, తోడేటి నాగేశ్వరరావు, ఎట్టి నరసింహారావు, ఎట్టి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా కొబ్బరి రైతులకు ప్రయోజనం

**అశ్వారావుపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట, దమ్మపేట మండలాల పరిధిలోని కొబ్బరి రైతులకు కేంద్ర ప్రభుత్వకొబ్బరి అభివృద్ధి బోర్డు ద్వారా అందిస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీ పథకం కింద ఈ ఏడాది మార్చిలో 235 మంది రైతులకు ప్రయోజనం కలిగిందని కొబ్బరి సాగు దారుల సంఘం నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. మంగళవారం విజయవాడ కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ మంజు నాథ్ రెడ్డికి మరో 466 మంది సాగు దారులకు చెందిన దరఖాస్తులను అందజేసారు. 311 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న కొబ్బరి తోటలకు రూ.64.75 లక్షల విలువైన ఎరువులు, ఇతర ఇన్‌పుట్ సబ్సిడీలను తొలి విడతగా అందజేశారని, గతంలో మూడు క్లస్టర్ల పరిధిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న రైతులకు రెండో విడత కోటా జూలై ఆగస్టు నెలల్లో అందనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం రెండు మండలాల నుంచి మరో రెండు క్లస్టర్ల పరిధిలోని 351 హెక్టార్ల కొబ్బరి తోటలకు చెందిన సుమారు 466 మంది రైతుల దరఖాస్తులను రెండు సహకార సంఘాల ద్వారా విజయవాడలోని కొబ్బరి అభివృద్ధి బోర్డు డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయానికి సమర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మా రాంబాబు, ఆళ్ళ నాగేశ్వరరావు, మద్దుకూరి నారాయణరావు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, జూన్ 16 ప్రభాతవార్త:**

అశ్వారావుపేటలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. బీఆరఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఓల్డ్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండలంలోని పలు ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి వేడుకలను ఘన నిర్వహించారు. కాసాని చంద్రమోహన్ కేక్ కట్‌చేసి మెచ్చా నాయకత్వం వర్థిల్లాలి, మెచ్చాకు శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమణారావు, సున్నం నాగమణి, జల్లిపల్లి శ్రీరామ్‌మూర్తి, వార్డు కౌన్సిలర్ భూక్యా ఉదయజ్యోతి, మందపాటి మోహన్‌రెడ్డి, కాసాని నాగశేష పద్మ, శంకా ప్రసాద్, జుజ్జురపు వెంకన్నబాబు, సంపూర్ణ, జుజ్జురపు శ్రీరామ్‌మూర్తి, మొటూరి మోహన్, చిక్కం మాధురి, ఎండి రహీన్ బేగం, సంకుల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.20 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**దమ్ము పేట రూరల్ జూన్ 16 ప్రభాతవార్త :**



మండలంలో రూ.1,20,80,000 విలువైన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శ్రీకారం చుట్టారు. విద్యా, రవాణా, చిన్నారుల సంక్షేమ మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం గ్రామాల అభివృద్ధికి దోహదపడనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంకం పాలెం పరిధి లోని కొడిసెలగూడెంలో టిడబ్ల్యూయూపీఎస్ పాఠశాలకు నిర్మించిన ప్రహరీ గోడ, పట్వారిగూడెం గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మిం చిన ఎనిమిది సీసీ రోడ్లు బాలరాజుగూడెం గ్రామపంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన ఎంపీపీఎస్ పాఠశాల ప్రహరీ గోడ, మొండి వెర్ర గ్రామంలో రూ.11.80 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లను ప్రారంభించారు. నాగుపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన ఆధునిక అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించి చిన్నారుల విద్య పోషకాహారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తొట్టిపంపు గ్రామంలో ఎంపీయూపీఎస్ పాఠశాలకు రూ.10 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను లింగాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలకు రూ.20 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడలను ప్రారం భించారు. మారప్పగూడెం గ్రామపంచాయతీ కొత్తూరులో రూ.8 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని పాత చీపురుగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభోత్సవం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు బలపడితేనే పల్లె పిల్లల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలు కూడా నాణ్యమైన విద్యను అందుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే సంకల్పంతో రోడ్లు విద్యాసంస్థలు అంగన్‌వాడీ కేంద్రాలు తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, ఎంఈఓ జగపతి, గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కరించండి



**దమ్మపేట, జూన్ 16 ప్రభాతవార్త:**

దమ్మపేట సెంటర్ ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించవద్దని వారి సమస్యలు పరిష్కరించాలని మంగళవారం సిఐటియు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయ ణకు అందజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ దమ్మపేట సెంటర్ దుకాణాల యజమానులు డ్రైనేజీ పూటిక తీత పనులు ఎవరికి వారు కార్మికులను పెట్టి శుభ్రపరుస్తూ గ్రామ పంచా యతీకి సహకరిస్తున్నారన్నారు. చిరువ్యాపారులు కూడా కొద్ది పెట్టుబడితో వ్యాపారాల నిర్వహిస్తూ తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నారని అట్లాంటిది ఫుట్ పాత్ వ్యాపారులను తొలగించి వేరే చోటికి తరలిస్తామని ఈ నాలుగు రోజుల వ్యవదిలో ఖాళీ చేయాలని కార్యదర్శి చెబుతున్నారని ఎన్నో ఏళ్లుగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని ఖాళీ చేయించరాదన్నారు. ఈ కార్యక్రమంలో మురహరి రఘు, పుల్లారావు, యుగంధర్, సుమన్ నాగరాజు పాల్గొన్నారు.

## మెచ్చాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వలీపాషా

**దమ్మపేట, జూన్ 16 ప్రభాతవార్త:**



మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు మండల టిడిపి అద్యక్షుడు ఎండి వలీపాషా మంగళవారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.మెచ్చాను కలుసుకున్న ఆయన ఎమ్మెల్యేగా అహర్నిశలు శ్రమించి చేపట్టిన ఎన్నో వినూత్న కార్యక్రమాలు మా అందరికి ఎంతో స్ఫూర్తినిచ్చాయని క్షేత్ర స్థాయిలో నియోజకవర్గ అభివ ృద్ధి చేయడంలో మీ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**అశ్వారావుపేట అర్బన్, జూన్ 16 ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలోని సీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ అత్యంత ఘనంగా నిర్వహించబడింది. మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. జూపల్లి మాట్లాడుతూ.. విద్యాభివృద్ధే సమాజాభివృద్ధికి అసలైన పునాది అని స్పష్టం చేశారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో చదువుకుని, విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ లీడర్ జూపల్లి ప్రమోద్, నాయకులు, వార్డు ప్రతినిధులు, కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**దమ్మపేట రూరల్ జూలై 16 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు చీకటి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం భార్య గంగా విజయలక్ష్మి విద్యార్థులకు వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని ప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే అందజేశారు. జిల్లాలో రెండవ స్థానం సాధించి బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థిని మేక అన్విత ను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, ఎంఈఓ జగపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, పాఠశాల సిబ్బంది, పానుగంటి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.




## మళ్ళీ సిఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా మెచ్చా అవ్వాలని పూజలు



**దమ్మపేట, జూన్ 16 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆరఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా

నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రం దమ్మపేటలో బిఆరఎస్

నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ మర్రి భక్తాంజనేయ స్వామి వారి ఆలయంలో మెచ్చా ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్రానికి కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, మెచ్చా నాగేశ్వరరావు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కావాలని బిఆరఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఫ్రూట్స్, బ్రెడ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్, పార్కలగండి సర్పంచ్ కొమరం సుశీల, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు, దారా యుగంధర్, జలగం వాసు, తుమ్మల లక్ష్మణ్ రావు, సోయం రాజ బాబు, విష్ణు, రావుల శ్రీనివాసరావు, దారా రాము, ఉయ్యాల లక్ష్మీ నారాయణ, రూపా రాంబాబు, బుడే, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీనివాసరావు, గాజుబోయిన శ్రీను(ఆటో), వల్లేపు నాగేశ్వరరావు పుల్లారావు, కొలికపోగు ధర్మ, శ్రీరాముల చక్రధర్ రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి పెద్దపీట: ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, జూన్ 16 ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యారంగ అభివృద్ధికి కృషిచేస్తున్నామని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అంకంపాలెం పంచాయతీ పరిధిలోని కోడి సెలగూడెం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన టీడబ్ల్యూపీఎస్ పాఠశాల ప్రహరీ గోడను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారానే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగానే ఈ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. పాఠశాల పరిసరాలు సురక్షితంగా, ఆహ్లాదకరంగా ఉంటేనే విద్యార్థులు ఉత్సాహంగా చదువుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, ఉప సర్పంచ్ పెనుబల్లి కుమారి, పంచాయతీ సెక్రటరీ పృథ్వి కుమార్, నాయకులు వాడే వెంకట్రావు, సోయం ముత్యాలరావు, కాక వెంకటేశ్వరావు రాము, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

### బడిబాట సమర్థవంతంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

*కారేపల్లి జూన్ 16 ప్రభాతవార్త*

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేసే క్రమంలో బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆకస్మికంగా సందర్శించారు.. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియను సమీక్షి ంచి, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూబడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.పాఠశాల వంటగది, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రీస్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య సేవల అమలుపై ఆరా తీశారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమని, పిల్లలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలు, అంగన "వాడీ కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్వైద్యులు, సిబ్బంది సమయపాలనతో**

**బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి**

**నూతన ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు**

**వైరా పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసి, నూతనంగా**

**నిర్మాణంలో ఉన్న ఏరియా హాస్పిటల్ పురోగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

*వైరా టౌన్ జూన్ 16 (ప్రభాతవార్త)*

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సిసెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. అంతకు ముందు వైరా మండలం కేంద్రంలో నూతనంగా రూ. 37.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సమన్వయ సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష ్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచిం చారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది ఉన్నారు.



# విశ్వనాథపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

### మండల అధికారులకు పలు సూచనలు

**వార్త ప్రభావం**

*కారేపల్లి జూన్ 16 ప్రభాతవార్త*

సింగరేణి మండలం విశ్వనాథపల్లిగ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సరం తొలి రోజే తలెత్తిన నీటి సమస్యలు, అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్ల కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పై సోమవారం "వార్త " పత్రికలో కాగితాలకే పరిమితమైన ఆదేశాలు నీటి సమస్యకుపరిష్కారం లేదా? ప్రారంభం రోజే నీటి కష్టాలు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. స్పందించారు. మంగళవారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు ఎలా ఉన్నాయో తెలుసుకొని ఆయా పాఠశాలల్లో విద్యుత్తు త్రాగునీటి సరఫరా టాయిలెట్ల పరిశీలన చూడాలని ఎంఈఓ జయరాజును ను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి పుస్తకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.మండలంలో అన్ని పాఠశాలలకు గ్యాస్ స్టవ్ ల పంపిణీ జరిగేలా చూడాలని ఎమ్మార్వో వెంకటేశ్వర్లు ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ లకు సూచించారు. అదేవిధంగా విశ్వనాథపల్లి ఉన్నత పాఠశాలకు వంట గ్యాస్ కావాలని సిబ్బంది తెలపడంతో సిలిండర్ గ్యాస్ స్టవ్ లను అందజేశారు. అయితే జిల్లా కలెక్టర్ పర్యటిస్తారని సమాచారం తెలుసుకున్న గ్రామపంచాయతీ సిబ్బంది నల్లాలు ఏర్పాటు చేయడంతో పాటు దిద్దుబాటు చర్యలు తీసుకోవడం కోసమెరుపు.






# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

**రూ.2.16 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం..**

**రూ.30.లక్షలతో ఏడిఏ భవనం నిర్మాణానికి శంకుస్థాపన.**

**కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే..ప్రజా ప్రభుత్వం..ఇందిరమ్మ ప్రభుత్వం.**

**వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్.**

*ఏన్కూరు, జూన్ 16, ప్రభాత వార్త :*

వ్యవసాయ రంగం సుస్థిరంగా అభివృద్ధి చెందేందుకు స్థిరమైన విద్యుత్ సరఫరా అత్యంత కీలకం అని..రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష ్యం అని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్నాయక్ అన్నారు.మండల పరిధిలోని బురదరాఘవపురం గ్రామంలో 2.16 కోట్ల రూపాయలతో అంచనా వ్యయం తో నిర్మించనున్న 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు..తిమ్మారావుపేట గ్రామంలో టీఎస్ ఎస్పీడిసి ఎల్ ఆధ్వర్యంలో 30 లక్షల రూపాయలతో ఏడిఏ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మా ట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగ అభివృద్ధికి అత్యం త ప్రాధాన్యత ఇస్తూ..గ్రామీణ..పట్టణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యుత్ సేవలను అందించేందుకు కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.బురద రాఘవపురం మరి యు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష ్యం అని ఆయన అన్నా రు.33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ద్వారా మెరుగైన విద్యుత్ సదు పాయం అందుబాటులోకి రానుందని ఆయన అన్నారు.నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా విద్యుత్ సరఫరా సామర్థ్యం పెరగడంతో పాటు పరిసర గ్రామాలకు స్థిరమైన..నిరంతరాయ విద్యుత్ సరఫరా లభిస్తుందని ఆయన అన్నారు.విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతు న్న ప్రజలకు శాశ్వత పరిష్కారం కానుందని ఆయన అన్నారు.రైతులు భూగర్భ జలాలను సాగు కోసం సులభంగా వి నియోగించుకునేలా..గ్రామాలు అభివృద్ధి దిశగా వేగంగా పయనించేలా ఈ సబ్ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యుత్ శాఖలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన అ న్నారు.వైరా నియోజకవర్గంలో తిమ్మారావుపేట కేంద్రంగా విద్యుత్ శాఖకు సంబంధించిన సేవలను ప్రజలకు అం దుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని అని అన్నారు.ఏడిఏ భవనంలో ఏడిఏ..ఏఈ..ఈఆర్ ఓ..తది తర విద్యుత్తు శాఖ సేవలు ఒకచోట అందుబాటులో ఉండడంతో..విద్యుత్ బిల్లులు..ఇతర సమస్యల పరిష్కారం కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి న అవసరం ఉండదని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృ ద్ధి కోసం ప్రతి గ్రామానికి..ప్రతి ఇంటికి సక్రమంగా మౌలిక వసతులు అందించడానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు.కాం గ్రెస్ ప్రభుత్వం అంటేనే..ప్రజా ప్రభుత్వం.. ఇందిరమ్మ ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ స్ఫూర్తిని కొన సాగి స్తూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి ఆర్థిక భా రాన్ని తగ్గిస్తుందని ఆయన అన్నారు.ఇలాంటి నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతాయని ఆయన స్ప ష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేత ము చేస్తూ..ప్రజలకు నిరంతర..నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష ్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.గత పాలకుల చేతకాని తనం వల్ల రాష్ట్రంపై పడిన రూ.ఎనిమిది లక్షల కోట్ల అప్పుల భారాన్ని మో స్తూనే..ఏటా రూ.76 వేల కోట్లు అసలు వడ్డీల రూపంలోనే చెల్లిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ రా జ్యం నడిపిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు సుమలత,రాణి,ఎస్ ఈ శ్రీనివాస చారి,ఎస్ ఏ ఓ శ్రీధర్,డిఈలు బుద్ధ పవర్,రమేషు,ఏఈ శ్రీధర్,ఏడిఈ యాసీన్, ఏఈ ఉమాకాంత్, వెంకన్న,ఉప సర్పంచులు శ్రీను,వెంకట్ నారాయణ,పంచాయతీ కార్యదర్శులు సాయి, కోటేశ్వరరావు,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలి...

**- పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలి...**

**- త్వరలో రెవెన్యూ ఫారెస్ట్ జాయింట్ సర్వే చేస్తాం...**

**- సత్తుపల్లి, ఏంసూరు, మండలాల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష....**



**సత్తుపల్లి జూన్ 16 ప్రభాతవార్త:**

ప్రజలకు నిత్యం ప్రభుత్వ శాఖ లా అధికారులు అందుబాటులో ఉండి, ప్రభుత్వ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మండలంలోని అన్ని శాఖల అధికారులకు సూచించారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం సత్తుపల్లి, ఏం సూరు, మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులు, జిపిఓల, పంచాయతీ సెక్రటరీ లు, హౌసింగ్ శాఖ జేఈలు, తో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించి పై విధంగా అన్నారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారనిఅట్టి పథకాలు అర్హులైన పేదవారికి అందించడంలో అధికారులు నిరక్ష ్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదని ఆమె హెచ్చరించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా ఎలాంటి అంటువ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. పై మండలాల్లో ప్రతి గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న పథకాలు తీరునుఆయా శాఖల అధికారులతో ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఇటీవల నిర్వహించిన ప్రజా దర్బార్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే అర్హులైన వారు దరఖాస్తులు చేసుకున్నా రేషన్ కార్డుల త్వరగా పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్నభూసమస్యలనుపరిష్కరించాలని, త్వరలో రెవెన్యూ ఫారెస్ట్ శాఖల ఎంజాయ్మెంట్ సర్వే కూడా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సూచించారు. జిల్లా మంత్రులైన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ సహకారాలతో కోట్లాది రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఇట్టి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉండి అందరికీ అందే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాష, తాసిల్దారులు పున్నం సత్యనారాయణ,మాణిక్యారావు, ఎంపీడీవోలు సిహెచ్ నాగేశ్వరావు, కావ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కాసర చంద్రశేఖర్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, ఎండి కమలపాష, అయ మండలాల ఆర్ ఐ లు, జిపిఓలు, గ్రామ సెక్రెటరీలు, తదితర అధికారులు అన అధికారులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తితోపాటు కార్మికుల రక్షణ ముఖ్యం....

**- సింగరేణి గనులు తనిఖీ చేసిన డిఎంఎస్, జిఎం సేఫ్టీ...**



**సత్తుపల్లి జూన్ 16 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని ఓపెన్ కాస్ట్ గనులలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికుల రక్షణ, ఆరోగ్యం ,సింగరేణికి అత్యంత ముఖ్యమని డిఎంఎస్ డాక్టర్ ఐ సత్యనారాయణ కేజీఎం రీజియన్ జిఎం ( సేఫ్టీ) శ్రీకృష్ణ గోపాల్ తివారి లు అన్నారు.సత్తుపల్లి ఏరియా గనుల్లో భద్రత, కార్మికుల ఆరోగ్య ప్రమాణాలనుపరిశీలించేందుకు డి ఎం ఎస్ డాక్టర్ ఐ. సత్యనారాయణ, కేజీఎం రీజియన్ జిఎం (సేఫ్టీ) శ్రీ కృష్ణ గోపాల్ తివారి లు కలిసి జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ గనిలో మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.గనిలోని ఉత్పత్తి ప్రాంతాలను పరిశీలించిన అనంతరం, అక్కడ ఒక ప్రత్యేక సేఫ్టీ మాక్ డ్రిల్ నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సింగరేణి ఉద్యోగులకు, షూషి ఇన్ఫ్రాస్ట్రక్చర్, పి.సి. పటేల్ కాంట్రాక్ట్ కార్మికులకు అవగాహన కల్పించారు. బొగ్గు ఉత్పత్తితో పాటు కార్మికుల రక్షణ, ఆరోగ్యం సింగరేణికి అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా వారుపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిఎం, జె.వి.ఆర్.ఓసి పి.ఓ ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, ఎస్ ఓటు జిఎం బొల్లం శ్రీనివాస్, కిష్టారం పి.ఓ సునీల్ వర్మ, ఏరియా ఇంజనీర్ కె. సోమశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు బి. శ్రీనివాసరావు, జి.వి. రావు, ఎస్.ఓ.ఎంలు బి. రాజేశ్వరరావు, బుడగం. రామకృష్ణ, జి. కళ్యాణ్ రామ్, సేఫ్టీ ఆఫీసర్ గోవింద్, సంక్షేమ అధికారులు కావ్య, శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు ఇవ్వాలి



**పెనుబల్లి, జూన్ 16, ప్రభాతవార్త:**

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని రైతు సంఘం ఆధ్వర్యంలో పెనుబల్లి వ్యవసాయ అధికారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు రైతులకు అందకపోవడం వల్ల రైతుల వేసిన పంట పొలాలు దిగుబడి లేక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. నకిలీ ఎరువులు, పురుగుమందులు గుర్తించి సంబంధిత విక్రయిదారులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. రైతుల పంట పొలాలకు సరిపడా విత్తనాలు తో పాటు యూరియా కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో రైతు సంఘం నాయకులు చిట్టి మొదల కృష్ణయ్య, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, రైతు సంఘం నాయకులు చిమట విశ్వనాథం, కందే సత్యం, ప్రతాప్ పాల్గొన్నారు.

# డ్రైనేజ్ శుభ్రతపై దృష్టి పెట్టిన మున్సిపల్ చైర్మన్

**కల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపల్ పరిధిలో రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య సమస్యలు ప్రధానంగా డ్రైనేజీలు సమస్యలున్నచోటె ఎక్కువ ఉంటాయని అన్ని వార్డులలో డ్రైనేజ్ శుభ్రత మీద దృష్టి సారించారు. ఆ క్రమంలో భాగంగా మంగళవారం 17 వార్డు లో డ్రైనేజీ పనులను కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, నూతన కమిషనర్ సాయి కృష్ణారెడ్డి దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డ్ కౌన్సిలర్ కనపర్తి శ్యామల, 16 వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, మున్సిపాలిటీ సిబ్బంది, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.






# నేడు సత్తుపల్లి రానున్న బిజెపి నేత పొంగులేటి...

**సత్తుపల్లి జూన్ 16 ప్రభాతవార్త :**



బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాల సహ ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి బుధవారం సత్తుపల్లి రానున్నారు. సత్తుపల్లి ఏరియాలోని సింగరేణిలో జరుగుతున్న బొగ్గు అక్రమాలు పై, సైలో బంకర్ నిర్మాణాల అక్రమాల తీరుపై, అలాగే మండలంలో బుగ్గపాడు గ్రామంలోని ఫుడ్ పార్కులో లోని అతి తక్కువ ధరకు 72 ఎకరాల భూమిని ఆంధ్రాలోని పారిశ్రామిక వేత్తకు అమ్మిన ప్రదేశాన్ని బిజెపి నేత డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పరిశీలించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు డాక్టర్ సుధాకర్ రెడ్డి సత్తుపల్లి పర్యటనకి వచ్చి ఆరోపణలు వస్తున్న పైన తెలిపిన ప్రదేశాలను స్వయంగా ఆయన పరిశీలించనున్నట్లు బిజెపి పార్టీ వర్గాలు తెలిపాయి.

# సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

**కల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త:**



కల్లూరు, శాంతి నగర్ వీధి లో గల ఎంపిపిఎస్ కల్లూరు హెచ్ డబ్ల్యూ పాఠశాల లో అక్షరాభ్యాసన కార్యక్రమం ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రత్నమాధురి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. అదే విధంగా ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు బుక్స్ పంపిణీ పెద్దల చేతుల మీదుగా పంపిణి చేశారు. మాజీ ఎంపిటిసి కొండూరి కిరణ్ మాట్లాడుతూ విద్య యొక్క అవశ్యకత, శాంతినగర్ లో పాఠశాల యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. తల్లిదండ్రులు తమ అభిప్రాయాలలో ఎండిఎమ్ కిచెన్ షెడ్ అవసరాన్ని తెలియపరిచారు. తదుపరి విద్యార్థుల కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహించారు. హాబిటేషన్ లో గల పురప్రముఖులు 19వ వార్డు కౌన్సిలర్ ఖమ్మంపాటి రాధా వీరయ్య , ఉపాధ్యాయులు సుధీర్ , మాజీ వార్డు మెంబర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఆశ కార్యకర్త బీఎల్వో జి సమాధానం, కనకపూడి జయరాజు , వెంకట లక్ష్మీ ్మ, కంటిపూడి నాగరాజు, మల్లాది త్రివేణి, కె మమత, ప్రసన్న కుమారి, పాఠశాల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి

**పెనుబల్లి, జూన్ 16, ప్రభాతవార్త:**

వడదెబ్బతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామానికి చెందిన నేరెళ్ల వెంకటేశ్వరరావు (55) వడదెబ్బ సోకి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పెనుబల్లి మండలం రామచంద్ర రావు బంజర గ్రామంలో మంగళవారం చెల్లెలు ఇంటికి వచ్చాడు. అదే రోజు కెడబ్ల్యూ చౌడవరం గ్రామంలోని తన కూతురి ఇంటికి చేరుకున్నాడు. కూతురు ఇంటికి చేరుకుని వాంతులు చేసుకొని అస్వస్థకు గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షి ంచి అప్పటికే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

# అక్రమ బట్టీలకు..అధికారికంగా మట్టి..

**నాలా కన్వర్షన్ లేకుండా బట్టీల నిర్వహణ**

**ఆ బట్టీలకు ఇరిగేషన్ అధికారులు మట్టి అనుమతులు..**

**చోద్యంచూస్తున్న రెవెన్యూ అధికారులు**

**ఖమ్మంరూరల్ టూ కూసుమంచికి రవాణా**

**అధికారుల తీరుతో ప్రభుత్వాదాయానికి గండి**

**వ్యవసాయేతర భూమికీ రైతుభరోసా..?**

**అన్నిశాఖల అధికారులకూ అమ్యామ్యాలు..?**

**కన్నెత్తి చూడని జీపీవోలు, ఆర్ఐలు**

*కూసుమంచి, జూన్ 16 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలో అక్రమ బట్టీల నిర్వాహకుల ఆగడాలు మండల సరిహద్దులు దాటుతున్నాయి. కూసుమంచి మండలకేంద్రంలోని తురకగూడెం రోడ్డు వెంబడి నిర్వహించబడుతున్న బట్టీల నిర్వాహకులు ఒక్కో బట్టీకి సుమారు 10నుంచి 15ఎకరాల వ్యవసాయ భూమి కౌలుకు తీసుకుని, వ్యవసాయాధికారులను, రెవెన్యూ అధికారులను బురిడీ కొట్టిస్తూ ఇష్టరాజ్యంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. ఈ బట్టీల నిర్వాహకుల ఆగడాలు ఎరిగిన మండల ఇరిగేషన్ అధికారులు, మండలప్రజలు కూసుమంచి మండలంలోని ఏ చెరువునుంచి రేగడి మట్టి తోలుకునేందుకు అనుమతులు ఇవ్వకుండా ఉండడంతో నిర్వాహకులు ఖమ్మంరూరల్ మండలంలోని చెరువులనుంచి నల్లరేగడి మట్టి బట్టీలకు తోలుకునేందుకు అనుమతులు తీసుకోవడం, అధికారులు కూడా గుడ్డిఎద్దు చేలో పడినట్లు బట్టీలు నిర్వహించబడుతున్న భూములను వ్యవసాయేతర భూములుగా తహసీల్దార్ నుంచి అనుమతులు ఉన్నది లేనిది చూడకుండా అనుమతులు ఇవ్వడంతో అక్రమ బట్టీల నిర్వాహకులు తమకు అన్ని అనుమతులు ఉండబట్టే మట్టి గుట్టలుగా తోలుకుంటున్నాం అంటూ మీసం మెలేసి మండల అధికారులకు సవాల్ విసురుతున్నారు.

**కన్నెత్తి చూడని జీపీవోలు, ఏఈవోలు..**

మండలంలో బట్టీలు నిర్వహించబడుతున్న భూములపైపు గ్రామస్థాయిలో సేవలు అందించే జీపీవోలు కానీ, ఏఈవోలు కానీ, పంచాయతీ కార్యదర్శులు కానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అన్ని అనుమతులు ఉంటే గానీ, వ్యాపారం చేసుకోవాలని స్వయంగా రాష్ట్ర



రెవెన్యూ శాఖ మంత్రి సూచించినా సదరు బట్టీ నిర్వాహకులు మాత్రం ప్రభుత్వానికి అనుమతుల కింద చెల్లించాల్సిన రుసుము చెల్లించకపోగా, వ్యవసాయ భూమిగా కొనసాగుతుండడంతో రైతుభరోసా కూడా పొందడంతో ప్రభుత్వానికి భారంగా మారింది.

**ఇరిగేషన్ అధికారుల అత్యుత్సాహం.**

.ఖమ్మంరూరల్ మండల నీటిపారుదలశాఖ అధికారులు కనీసం బట్టీనిర్వాహకుల వద్ద రెవెన్యూ అనుమతులు చూడకుండా గుడ్డిగా మట్టి అనుమతులు ఇవ్వడం ఏంటని చర్చనీయాంశంగా మారింది. రైతుల వ్యవసాయ భూములకు తోలుకోవాలంటే సర్వేనంబర్లతో సహా సవాలక్ష పరిశీలన చేసే అధికారులు బట్టీల నిర్వాహకులు అనుమతులకు ధరఖాస్తు చేస్తే మట్టి ఎక్కడకు, ఎందుకు, అనే ప్రాథమిక విచారణ లేకుండా మంజూరు చేయడంవెనుక లక్షలు చేతులు మారినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి

**.పరిశీలించి, చర్యలు తీసుకుంటాం.**

**.తహసీల్దార్ సైదులు వివరణ..**



ఇదే విషయంపై కూసుమంచి తహసీల్దార్ డీ సైదులును ప్రత్యక్షంగా కలిసి వివరణ కోరగా.. ఇటుక బట్టీల భూములకు సంబంధించి నాలా అనుమతులు పరిశీలించి, వెంటనే చర్యలు తీసుకుంటాం. సిబ్బందిని పంపించి అక్కడ జరిగేవివరాలు సేకరిస్తాం..అన్నారు. గతంలో నోటీసులు జారీ చేసిన విషయం తాను తెలుసుకుని చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

## ఖాతాలో డబ్బులు మాయం....!

**తగిన న్యాయం చేయండి**

**బాధిత కళాకారుడు ఏపూరి సత్యనారాయణ ఆవేదన**

*నేలకొండపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:*

కళాకారుల పింఛన్ తో జీవితం గడుపుతున్న ఓ కళాకారుడి బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు మాయమాయ్యాయి. సమగ్ర విచారణ చేసి నా డబ్బులు రికవరి చేసి తగిన న్యాయం చేయాలని వేడుకున్నారు. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన ఏపూరి సత్యనారాయణ అనే కళాకారుడు ఖాతా లో నుంచి రూ. 21,500 డ్రా చేశారు. ఇటీవల కళాకారుడు పెండింగ్ పింఛన్ మొత్తం రూ. 90 వేలు తన ఖాతాలో జమ చేశారు. కాగా ఆ మొత్తం నుంచి రూ. 69,400 లను రెండు పర్యాయాలు డ్రా చేసుకున్నానని తెలిపారు. తరువాత మంగళవారం డబ్బులు అవసరం ఉండి ఏటీయం . వద్ద కు వెళ్లితే ఖాతా జీరో బ్యాలెన్స్ చూపిస్తుందన్నారు. అనుమానం తో ఖిస్టేట్మెంట్ ను పరిశీలిస్తే డ్రా చేసిన విషయం తెలుసుకుని అవాక్కయ్యారు. కానీ మిగతా సొమ్ము తనకు తెలియకుండానే రూ. 21,500 నగదును పలుమార్లు ఏటీయం ద్వారా డ్రా చేశారని పేర్కొన్నారు. గత నెల 15 వ తేదిన 4,500, 18 న 5. వేలు, 23 న రూ.10 వేలు, మరో



మారు రూ.1 లను ఏటీయం వద్ద డ్రా చేశారు. ఈ డబ్బులు మెత్తం కూడ ఖమ్మం నగరం లోని ఓ ఏటీయం వద్ద డ్రా చేసినట్లు స్టేట్మెంట్ లో ఉంది. కానీ ఆ ఏటీయం ఎక్కడ ఉందో కూడ బాధితుడు కు తెలియదు. కేవలం కళాకారుల పెన్షన్ పై ఆధారపడి జీవిస్తున్న తమ ఖాతా నుంచి గుర్తు తెలియని దుండగులు మాయం చేశారని, సమగ్ర విచారణ చేసి రికవరి చేసి తమకు అప్పగించాలని సైబర్ క్రైమ్ పోలీసులను బాధితుడు ఏపూరి సత్యనారాయణ ఆశ్రయించారు.




## ఫార్మర్ రిజిస్ట్రేషన్ 100శాతం పూర్తి చేయాలి..

*కూసుమంచి, జూన్ 16 (ప్రభాతవార్త ) :*

మండలంలో ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ నూటికి నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అధికారులకు సూచించారు. కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో



పాల్గొన్నారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఫర్టిలైజర్ యాప్ వాడకంలో రైతుల అనుభవాలను వివిధ జిల్లాల నుండి తెలుసుకున్నారు. అనంతరం కూసుమంచి మండలం వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని, గ్రామా లలో రైతులకు ఎల్నినో ప్రభావం ,పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, క్లస్టర్ లోని రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం పాలేరు గ్రామంలోని విత్తన ఎరువుల పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, నిలువ పట్టికను ప్రదర్శించాలని సూచించారు. నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ ఆత్మ సరిత, కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, కూసుమంచి మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ

*కూసుమంచి, జూన్ 16 (ప్రభాతవార్త) :*

పాలేరు అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రంలో మంగళవారం గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను వితరణ చేశారు. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ చేతుల మీదుగా 500 మంది విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగులను, నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫాదర్ కొమ్ము ఆంతోనీ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో విద్యను



అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు బ్యాగులను, నోట్ పుస్తకాలను అందించే కార్యక్రమం ఈసారి కూడా నిర్వహించామని తెలియ జేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రైతాంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు**

**గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్**

*నేలకొండపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:*

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆసంఘం నాయకులు మంగళవారం స్థానిక మండల వ్యవసాయ అధికారి యం.రాధ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్న పంటను విక్రయించి నెలలు గడుస్తున్న నేటికీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమైనా నేటికీ రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ కాకపోవడంతో వందలాది మంది రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రస్తుత వానకాలం వ్యవసాయ సీజన్లో పాసు పుస్తకాలతో సంబంధం లేకుండా రైతులకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలని, నకిలీ విత్తన విక్రయాలను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. గత యాసంగి సీజన్ లో రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 లు బోనస్ తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని, వ్యవసాయ పంటల సాగు నిమిత్తం యూరియా పంపిణీ నిమిత్తం ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ పద్ధతిని తక్షణమే రద్దుచేసి నేరుగా రైతులకు అందించాలని కోరారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగు చేసే పంట విత్తనాలను రైతులకు ఉచితంగా అందించాలని, సాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా పంట కాలువల మరమ్మతులు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయం నల్ల చట్టాలను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నరసింహారావు, నాయకులు మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, ఎరదేశి నర్సింహారావు, భూక్య కృష్ణ, మందడపు మురళీకృష్ణ, ఎలమద్ది లెనిన్, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



# షాడోలదే ఛత్రాధిపత్యం

**సర్పంచ్ సతి.. పెత్తనం పతి ది..**

**పేరుకే ఆమె సర్పంచ్... పెత్తనం మాత్రం భర్తల చేతుల్లోనే!**

**అధికారిక కార్యక్రమాల్లోనూ హల్ చల్**

**అధికారులకు షాడోలా బెదిరింపులు**

**ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 'సర్పంచ్ భర్తల రాజ్యం'పై తీవ్ర విమర్శలు**

**మహిళా రిజర్వేషన్‌ను బినామీ పాలనగా మార్చుతున్నారనే ఆరోపణలు**

**మంత్రి సీతక్క హెచ్చరించిన మారని పెత్తందారుల తీరు**




ఇల్లందు, ప్రభాతవార్త:
సమాజంలో పురుషాధిక్యం పెరుగుతున్న క్రమంలో మహిళలకు పురుషులతో సమానంగా హక్కులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పురుషులతో సమానంగా సమాజంలో చట్టసభల్లో మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాయి. అందులో భాగంగానే గ్రామస్థాయి నుంచి మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి ఎన్నికల్లో పురుషులతో సమానంగా జనాభా దామాషా ప్రకారం ఎన్నికల్లో సీట్ల రిజర్వేషన్లు తీసుకొచ్చాయి. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజంలో తన సేవలను విస్తృతపరచాలని చట్టసభల్లో వారి సలహాలు సూచనలతో దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ క్రమంలోని సర్పంచ్ నుంచి ప్రధానమంత్రి పదవి వరకు మహిళలకు అవకాశాన్ని బట్టి రిజర్వేషన్లను తీసుకొచ్చింది. కానీ ఈ రిజర్వేషన్లు మహిళలకు ఉన్నప్పటికీ రిజర్వేషన్లను కొంతమంది మహిళల భర్తలు అందిపుచ్చుకుంటూ మహిళల స్వేచ్ఛను తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు.ఎన్నికల్లో గెలిచిన మహిళల అధికారాన్ని పురుషులు తమ చేతుల్లోకి తీసుకొని మహిళను ఆట బొమ్మగా మార్చుతూ తమ పెత్తనాని చెలాయిస్తున్నారని స్పష్టంగా తెలుస్తుంది."ప్రజలు ఎన్నుకున్నది మహిళను... పాలిస్తున్నది మాత్రం ఆమె భర్త అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు!"గ్రామ పంచాయతీల్లో మహిళా సాధికారతకు ప్రతీకగా ఉండాల్సిన సర్పంచ్ పదవులు ఇప్పుడు కొన్నిచోట్ల భర్తల పెత్తనానికి వేదికలుగా మారుతున్నాయనే విమర్శలు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బలంగా వినిపిస్తున్నాయి. ప్రజల ఓట్లతో గెలిచిన మహిళా సర్పంచ్‌లు కేవలం సంతకాలకే పరిమితమవుతుండగా, అసలు అధికారాలు మాత్రం వారి భర్తల చేతుల్లోనే కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

"పదవి ఆమెది... పవర్ ఆయనది" అన్నట్లుగా గ్రామ పాలన సాగుతోందని గ్రామస్తులు మండిపడుతున్నారు. పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ కుర్చీలో కూర్చో వాల్సింది మహిళ అయినా, నిర్ణయాలు తీసుకుంటున్నది మాత్రం భర్తేనని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**మహిళా రిజర్వేషన్‌కు మసకబారుతున్న అసలు ఉద్దేశ్యం**

మహిళలను రాజకీయంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించింది. కానీ ఆ అవకాశాన్ని కొందరు కుటుంబాలు తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు వాడుకుంటున్నారనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. గ్రామాల్లో అభివృద్ధి పనుల ఎంపిక నుంచి అధికారులతో సమావేశాల వరకు అనేక విషయాల్లో సర్పంచ్ భర్తలే వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

"ఆమె గెలిచింది... ఆయన పాలిస్తున్నాడు" అనే వ్యాఖ్యలు గ్రామాల్లో ఇప్పుడు సాధారణంగా వినిపిస్తున్నాయి. ఇది మహిళా సాధికారతకు పెద్ద దెబ్బగా సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**అధికార హోదా మరిచిపోయిన కొందరు ఉద్యోగులు!**

ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, కొందరు ప్రభుత్వ ఉద్యోగులు తమ భార్యలను సర్పంచ్‌లుగా గెలిపించుకొని, ఉద్యోగ నియమాలను పక్కనబెట్టి పంచాయతీ వ్యవహారాల్లో ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండాల్సిన పరిమితులను మరిచి, సర్పంచ్ హోదాను తమ స్వంత అధికారంగా భావిస్తూ వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి."రెండు పడవలపై కాలు పెడితే గమ్యం చేరలేరు" అన్నట్లు ఉద్యోగ బాధ్యతలు ఒకవైపు, సర్పంచ్ అధికారాలపై అనధికార పెత్తనం మరోవైపు కొనసాగుతుండటంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కార్యాలయంలో సర్పంచ్ కాదు... భర్తే!**

కొన్ని గ్రామాల్లో పరిస్థితి మరింత విచిత్రంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజల సమస్యలు వినేది, అధికారులతో మాట్లాడేది, పనులపై సూచనలు చేసేది సర్పంచ్ కాదు... ఆమె భర్తేనని ఆరోపిస్తున్నారు. అధికారిక సమావేశాలకు కూడా కొన్నిచోట్ల మహిళా సర్పంచ్‌లకు బదులుగా భర్తలే హాజరవుతున్నారని సమాచారం.

"నీడ చెట్టుకన్నా పెద్దదైతే వెలుగు కనిపించదు" అన్నట్లుగా మహిళా నాయకత్వాన్ని భర్తల నీడ కప్పేస్తోందని మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**మంత్రి సీతక్క ఆగ్రహం... అయినా మారని తీరు!**

గ్రామ పాలనలో సర్పంచ్ భర్తల జోక్యంపై గతంలోనే మంత్రి సీతక్క తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధి మాత్రమే అధికారాలు వినియోగించాలని, భర్తలు లేదా కుటుంబ సభ్యులు జోక్యం చేసుకోవడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.సర్పంచ్ స్థానంలో భర్త, అన్న, తండ్రి లేదా కుమారుడు ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ కొందరు సర్పంచ్ భర్తల వైఖరిలో మాత్రం మార్పు కనిపించడం లేదని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

**ప్రజాస్వామ్యానికి మచ్చేనా..?**

ప్రజలు ఓటు వేసింది మహిళకు. కానీ అధికారాలు వినియోగించేది మరొకరు అయితే అది ప్రజాస్వామ్య వ్యవస్థకు అవమానమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మహిళా రిజర్వేషన్ లక్ష్యాన్ని నీరుగార్చే ఈ బినామీ పాలనపై ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు."అధికారం అప్పగించవచ్చు... బాధ్యతను కాదు" అనే మాటను గుర్తు చేస్తూ, మహిళా సర్పంచ్‌లు స్వయంగా ముందుకు వచ్చి గ్రామ పాలన చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**ప్రజల్లో ఇప్పుడు ఒక్కటే ప్రశ్న...**

"సర్పంచ్ కుర్చీలో కూర్చున్నది మహిళేనా...? లేక ఆమె వెనుక నుంచి పాలిస్తున్న భర్తేనా...?

"ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఇప్పుడు అధికార యంత్రాంగంపై, ప్రజాప్రతినిధులపై ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. లేదంటే మహిళా సాధికారత పేరిట కొనసాగుతున్న ఈ "సర్పంచ్ భర్తల రాజ్యం"పై విమర్శలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ప్రభుత్వ భూకబ్జాదారులపై రెవెన్యూ మంత్రి కన్నెర్ర

**రెవిన్యూ, నీటిపారుదల శాఖల, యంత్రాంగం కసరత్తు**

**ఎఫ్ టి ఎల్, ప్రభుత్వ భూములు గుర్తింపు పై సర్వే**

**"వార్త వరస కథనాలకు" కదిలిన యంత్రాంగం**

**వేశ్య కాంతల చెరువును జల్లెడ పడుతున్న అధికారులు**


ప్రభుత్వ భూమిని గుర్తిస్తున్న సర్వేయర్లు



సత్తుపల్లి జూన్ 16 ప్రభాతవార్త
సత్తుపల్లి పట్టణ ఊరు ముందు ఉన్న వేశ్య కాంతల చెరువు ఆక్రమణదారుల్లో బందీ అయింది. రెవెన్యూ, నీటిపారుదల శాఖ ల నిబంధనలకు తూట్లు పొడిచి భూ ఆక్రమణదారులు దర్జాగా కబ్జాభూమిని అనుభవిస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాదారులుఏళ్ల తరబడి అనుభవిస్తున్నారని ప్రజాప్రతినిధులు , అధికారులు గానీ, పట్టించుకోవటం లేదని ప్రజాసంఘాలు నుండి ఆరోపణలుఎల్లువెత్తుతున్నాయి. ఈనెల తొమ్మిదవ తేదీ, పదవ తేదీ, వార్త పత్రికలో రెండు రోజులు పాటు వరుసగా వేశ్య కాంతల చెరువు ఆక్రమణలపై కథనాలు రావడం జరిగింది. కథనాలకు స్పందించిన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల ఆధ్వర్యంలో వేశ్యకాంతల చెరువు ఆక్రమణ ప్రదేశాలను స్వయంగా పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎవరి చేతిలో అంగుళం ప్రభుత్వ భూమి ఉండటానికి వీల్లేదని మంత్రి పొంగులేటి అధికారులకు హుఖుం జారీ చేశారు.

**ప్రభుత్వ నెంబర్లు సరిహద్దులు గుర్తింపు....**

ప్రభుత్వ భూమి ఆక్రమణ గురైన విషయాన్ని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీరియస్ గా ఉండటంతో వేశ్య కాంతల చెరువు లోతట్టు, బయట భాగం, ముంపు, చెరువు శిఖం, ప్రభుత్వ భూమి, బంచరాయి, గ్రామకంఠం, లను గుర్తించే పని లో అధికారులునిమగ్నమయ్యారు. ప్రభుత్వ నెంబర్లైన 13, 19, 2,8, లలో సరిహద్దులను గుర్తించే పనిలో రెవెన్యూ సర్వేర్లు నిమగ్నమయ్యారు. ఎన్టీఆర్ కాలువ ప్రాంతంలో నీటిపారుదల శాఖ సంబంధించిన సరిహద్దులను ఫుల్ ట్యాంక్ లెవెల్ ( ఎఫ్టిఎల్) బఫర్ జోన్ ప్రాంతాలను గుర్తించే పనిలో ఆ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు.

ఈ భూ ఆక్రమణ పైరెవెన్యూ మంత్రి కన్నెర్ర చేయటంతో పాటు, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సైతం సీరియస్ గా రెవిన్యూ నీరుపారుల శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయటంతో కిందిస్థాయి అధికార యంత్రాంగం గత నాలుగురోజులనుంచిఉరుకులు పరుగులు పెడుతుంది.

**చెరువు విస్తీర్ణం 330 ఎకరాలు.....**

వేశ్య కాంతల చెరువు అధికారుల రికార్డుల ప్రకారం 330 ఎకరాల విస్తీర్ణంలో, 700 ఎకరాల భూములకు, దాదాపు వెయ్యి మంది పైగా రైతులకు ప్రతి ఏటా పంటలకు సాగునీరు అందిస్తుంది . నేడు చెరువు ఆక్రమణలదారుల బంధీలో పడి 100 ఎకరాలు కూడా ఉంటుందో లేదని ప్రజ లు, ప్రజా సంఘాలు, రైతులు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు పక్కనే ఉన్న పట్టా నెంబర్ లైన 3 ,4, 22, 24, 118, సర్వే నంబర్ల తో తెలివిగా దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకుని అనుభవిస్తున్నారని ప్రజలు, ప్రజా సంఘాల, నుండి తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. భూ ఆక్రమణదారుల నుంచి విలువైన ప్రభుత్వ భూమి నీ రెవిన్యూ నీటిపారుదల శాఖ అధికారులు పట్టుదల కృషితో వెలికి తీస్తే వందలాదిమంది పేద కుటుంబాల వారికి, భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణానికి ఇట్టి భూములు ఉపయోగపడతాయని ప్రజలు కోరుకుంటున్నారు.

**పట్టుదలగా ఉన్న ఎమ్మెల్యే....**

ప్రభుత్వ భూములు ఆక్రమణదారుల విషయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ కుమార్లు గట్టిగాపట్టు తలతో ఉన్నారు. వందలాదిమంది నిరుపేదలైన కుటుంబాలకు ఉపయోగపడే ఇట్టి భూమి అతి కొద్ది మంది చేతుల్లో ఉండటాన్ని ఎమ్మెల్యే దంపతులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే దంపతుల సూచనలు సైతం రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి అమలు చేయటంతో భవిష్యత్తులో నిరుపేదలకు ఇందిరమ్మ గృహాల గూడు కల్పించిన వారు అవుతారని ప్రజా సంఘాలు ,ప్రజలు, ఆశిస్తున్నారు.

# భూసేకరణ వేగవంతం చేయాలి

## క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అంకిత్...




కొత్తగూడెం, జూన్ 16 ప్రభాతవార్త

జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మంది రంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఇరిగేషన్, రెవెన్యూ, భూసేకరణ శాఖల అధికారులతో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్, సీతమ్మసాగర్ బహుళార్థక ప్రాజెక్టు, పులుసుబొంత ప్రాజెక్టు, సింగభూపాలెం ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పెండింగ్ అనుమతులు, సమస్య లపై పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా భూసేకరణ పురోగతి, భూ సర్వే పనులు, వివిధ ప్యాకేజీల వారీగా పెండింగ్‌లో ఉన్న అంశాలు, కోర్టు కేసులు, అనుమతుల స్థితిగతులను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమగ్రంగా చర్చించి, పనులు వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన అంశాలను నిరంతరం పర్యవేక్షి స్తూ, క్షేత్రస్థాయిలో ఎదురవు తున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. భూ సర్వే పనులను మరింత వేగవంతం చేసేందుకు అవస రమైతే అదనపు సర్వే యర్లను కేటా యించేందుకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని అధి కారులను ఆదే శించారు. అలాగే భూసేకరణకు సం బంధించిన పెం డింగ్ కోర్టు కేసులు, వివిధ అనుమతుల అంశాలను ప్రత్యేక దృష్టితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ, ఇరిగేషన్, భూసేకరణ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టుల అమలుకు అవసరమైన భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల పురోగతి జిల్లాలో అభివృద్ధికి కీలకమని, అందుకే ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్రనాథ్, డి ఆర్ ఓ పద్మావతి, ఆర్డీఓ మధు, సంబంధిత మండలాల తాసిల్దార్లు, ఇరిగేషన్ అధికారులు, భూ సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలి





జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

కారేపల్లి జూన్ 16 ప్రభాతవార్త

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేసే క్రమంలో బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆకస్మికంగా సందర్శించారు.. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియను సమీక్షించి, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయ పాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.పాఠశాల వంటగది, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీ లించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబం ధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రీస్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య సేవల అమలుపై ఆరా తీశారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమని, పిల్లలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# ప్రతి ఓటును కాపాడే బాధ్యత కార్యకర్తలదే..

## ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి..

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ తక్కళ్లపల్లి రవీందర్

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త





ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) మరియు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్, ఖమ్మం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏనుగుల రాకేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం మండలం, ఖానాపురం హవేలీ మండలం, టూ టౌన్ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులకు ఎస్ఐఆర్ ప్రక్రియ, డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఓటును కాపాడే బాధ్యత బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యులపై ఉందని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహనతో పనిచేస్తూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చూడాలని సూచించారు. ఓటర్లకు అవసరమైన ధ్రువపత్రాలు లేక ఇబ్బందులు ఎదురైతే వాటిని సమకూర్చడంలో సహకరించాలని, రెండు వేల రెండవ సంవత్సరం ఓటరు జాబితా ఆధారంగా అవసరమైన వివరాలను పరిశీలించి సంబంధిత పత్రాలను నిర్ణీత గడువులోపు సమర్పించేలా చూడాలని సూచించారు. ఓటరు జాబితాలో ఏవైనా లోపాలు, సవరణలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి సరిచేసే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం జిల్లా ప్రజలకు, పార్టీ శ్రేణులకు పూర్తిస్థాయిలో అందు బాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రక్రియ అమలులో ఎదురయ్యే లోపాలను అధిగ మించేందుకు ప్రతి పదిహేను రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. బూత్ కమిటీ సభ్యులకు లేదా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, సమస్యల పరిష్కారానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి బూత్ కమిటీ సభ్యుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటు విలువైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతోనే సొంతింటి కల సహకారం

**గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశాలు.**

**గ్రామాలలో సుమారు 60 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం.**

**గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు..**

**కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.**

**వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్.**

*ఏన్కూరు, జూన్ 16, ప్రభాతవార్త :*

ప్రజా ప్రభుత్వం తోనే సొంతింటి కల సహకారం అవుతుందని వైరా నియోజక వర్గ శాసనసభ్యులు మాలోతు రాం దాస్ నాయక్ అన్నారు.మండల పరిధిలోని తిమ్మారావుపేట..బురద రాఘవ పురం గ్రామాలలో నిర్మాణం పూర్తి చే సుకున్న ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు.అనంతరం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని కలి య తిరిగి పరిశీలించారు.లబ్ధిదారులకు..కుటుంబ సభ్యులకు మాలోతు రాందాస్ నాయక్ శుభాకాంక్షలు తెలిపిగృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అదే విధంగా ఆ రెండు గ్రామాలలో సుమారు 60 లక్షల రూపాయ లతో నిర్మించిన..సీసీ రోడ్లను ఆయన ప్రారంభోత్సవం చేశారు.అనంతరం గ్రామాలలోని లబ్ధిదారులకు సీఎంఆర్ ఎ ఫ్..కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను రాందాస్ నాయక్ చేతుల మీదుగా అంద జేశారు.ఈ సందర్భముగా మాలోతు రాందా స్ నాయక్ మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యములోనే పేద ప్రజల సొంత ఇంటి కలలు సాకారం అవుతాయని ఆయ న తెలిపారు.ఎన్నో ఏళ్లుగా..కలగన్న సొంత ఇంటి కలను నిజం చేసిన ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డికి మాలోతు రాందాసు నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి గ్రామంలో నిరుపేదల సొంతింటిని కలలను నె రవేర్చడం ద్వారా వారి కుటుంబాలలో ఆనందం వెల్లి విరుస్తుండటం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో భాగ స్వామిగా ఉండటం గర్వ కారణమని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుస్తూనే పేదల సంక్షేమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారని ఆయన తెలిపారు.ప్రతి అర్హుడికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని ఆయన తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణము ద్వా రా పేద కుటుంబాలకు స్థిర నివాసం కల్పించబడుతుందని..వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నిరు పేదలకు సొంత ఇంటి కల సహకారం చేయడానికి ప్ర భుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిందని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల అభివృద్ధి..సంక్షే మానికి నిరంతర కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మ్మ ఇళ్లు పథకం..ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుం దని ఆయన తెలిపారు.ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికం గా విజయం సాధించా లని మహిళలకు ఆయన సూచించారు.అన్ని గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష ్యం అని ప్రజల కు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తూ..రోడ్ల సౌకర్యాలు కల్పనకు నిధులు మంజూ రు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని..కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్ర భుత్వం లక్ష ్యం అని ఆయన స్పష్టం చేశారు.గ్రామాలలో అంతర్గత రహదారుల సమ స్యను శాశ్వతంగా పరిష్కరిం చేందుకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని ఆయన తెలిపారు.ప్రజాధనం సద్వినియోగం అ య్యేలా పనులలో పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.పే దింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి ్మ..షాదీ ముబారక్ ఉన్నదని ఆయన అన్నారు.మహిళలు డబ్బు లను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈకార్య క్రమంలో మండల తహసిల్దార్ సి హెచ్ శేషగిరిరావు,ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ,ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ,సర్పంచులు సుమలత,రాణి,జిల్లా నాయ కులు కొప్పుల ప్రభావతి రెడ్డి,సామేలు,పిఆర్ ఏఈలు సూర్య నారాయణ,అ నూష,హౌసింగ్ ఏఈలు స్నేహ,కరిష్మా, ఉప సర్పంచులు శ్రీను,వెంకటనారాయణ,గ్రామ పంచాయతీ కార్యదర్శిలు సాయి,కోటే శ్వరరావు,వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,ఓబీసీ మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు,మాజీ ఎంపీటీ సీ మేడా ధర్మారావు,వాసి రెడ్డి నాగేశ్వరరావు,నన్నే ఖాన్,ఆర్ కె,పిచ్చయ్య,రఘురాం ప్రసాద్,గుర్రం రవి,వెంకన్న,గ్రామ పంచాయతీల సర్పంచు లు,ఉపసర్పంచులు,వివిధ శాఖల అధికారులు,గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నా యకులు,తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాలి

**అదనపు కలెక్టర్ శ్రీజ**

*కారేపల్లి జూన్ 16 ప్రభాతవార్త*

మ్యాపింగ్ పూర్తయిన ప్రతి ఓటరు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని, ఫారం సమర్పించని పక్షంలో వారి పేరు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉండదని ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీజ స్పష్టం చేశారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ శిక్షణ కార్యక్రమం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఇప్పటివరకి ఓటరు జాబితాలో ఎంతమందిని మ్యాపింగ్ చేశారు మ్యాపింగ్ చేయని వారిని ఏబిసిడి వర్గాలుగా విభజించి వారి యొక్క డాక్యుమెంట్స్ 25వ తారీకు లోపు కలెక్ట్ చేసి 25వ తారీకు నుంచి మూడుసార్లు ప్రతి ఒక్క ఓటరు ఇంటికి వెళ్లాలన్నారుఅనంతరం అభ్యంతరాలు నమోదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడి సమస్యలు తలెత్తుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు సేకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ కాని ఓటర్ల నుంచి ఫారాలతో పాటుగుర్తింపు పత్రాలు కూడా సేకరిస్తారని, అనామలీ ఓటర్ల సమస్యలను అవసరమైన పత్రాల ఆధారంగా పరిష్కరిస్తామని చెప్పారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు ఇన్చార్జి ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ తోని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్ మండల వివిధ సర్పంచులు కపంచాయతీ కార్యదర్శుల పాల్గొన్నారు.



## కామేపల్లి లో వైభవంగా గురుదేవుల ఆరాధన ఉత్సవాలు

*కామేపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:*

హరే రామ నామాన్ని సంకీర్తన రూపంలో విశ్వ వ్యాప్తం చేసిన మహానీయుడు సద్గురు శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామి ఆరాధన ఉత్స వాలు మంగళవారం కామేపల్లి గురు మందిరంలో భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగాయి.గురుదేవుల 53వ,వర్ధంతి సందర్భంగా జరిగిన ఆరాధన ఉత్స వాలలో భాగంగా స్వామి వారికి తుంగతుర్తి సాయి రామకృష్ణ కృష్ణ రాణి నేతృత్వంలో పాదపూజ,గురుదేవుల ఆరాధన,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హనుమాన్ చాలీసా పా రాయణం,రామనామ సంకీర్తన చేశారు.ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త కేశగాని వెంకటేశ్వర్లు గురుదేవుల గురించి వివరిం చారు.ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,నాగభూషణరా వు,రఘు, నాగు బండి హనుమంతరావు, భైరోజు శ్రీనివాస చారి,భూక్యా శ్రీను నా యక్,రమేష్ నాయక్,మేకల నాగేశ్వరరా వు,శ్రీనివాస్,జక్కుల మనోజ్, దీవెల రామనరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి సర్పంచ్ జాయ్ లూసీ

**మహిళా సంఘం భవనాలకు భూమిపూజ**

**ఉచిత వైద్య శిబిరం పరిశీలన**

*కామేపల్లి,జూన్ 16 ప్రభాతవార్త:*

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు





అందిస్తున్న ప్రోత్సాహకాలను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించాలని కోరారుముచ్చర్ల పంచాయతీ కి ప్రభుత్వం మంజూరు చేసిన రెండు మహిళా సంఘం భవనాల నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ భూమిపూజ చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మూడు మహేందర్, చల్లా వెంకన్న, గ్రామ పెద్దలు శతకోటి హనుమంతరావు, కోల లక్ష్మీ ్మనారాయణ, రేగళ్ల రాము, కోలా వెంకటేశ్వర్లు, తూము వెంకటేశ్వర్లు, నున్నా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల్లో జమైన రైతుల పంట సొమ్ములు..

**అప్పు పేరుతో కోత పెట్టకుండా అందించాలి..**

**రైతు భరోసా నిధులు విడుదల చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులకు వినతి**

*కొణిజర్ల జూన్ 16 ప్రభాత వార్త :*

ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్న, ఇతర పంట డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలి అని, మొక్కజొన్న డబ్బులు బ్యాంకులు పాత అప్పు క్రింద జమ చేయకుండా రైతులకు అందించాలి అని, రైతు భరోసా నిధులు విడుదల చేయాలి అని, కోరత లేకుండా భూమి కలిగిన ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు కొణిజర్ల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ముమ్మరం గా ఉందని రైతులకు విత్తనాలు , దుక్కులు ఖర్చు తోపాటు గత సీజన్లో వ్యవసాయం కోసం పెట్టుబడి, అప్పు వడ్డీలు భారం నుంచి రైతులకు విముక్తి లేదని ఖమ్మం జిల్లా లో పెండింగ్ లో ఉన్న మొక్కజొన్న డబ్బులు 650 కోట్ల రూపాయల తక్షణమే రైతులకు అందించాలి అని అన్నారు. రబీ సీజన్లో పెండింగ్ లో ఉన్న రైతు భరోసా తోపాటు ఈ ఖరీఫ్ సీజన్ రైతు భరోసా నిధులు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు, పెరిగిన ఎరువులు ధరలు తగ్గించాలి యూరియా కోరత లేకుండా సరఫరా చేయాలి అని అన్నారు, పంట కాలువలు మరమ్మతులు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొప్పుల కృష్ణయ్య ,వైరా డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ, మండల అధ్యక్షులు చింతనిప్పు నరసింహారావు, కార్యదర్శి దొడ్డపనేని కృష్ణార్జున రావు, తాతా శేషయ్య,

